

# ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. డిసెంబర్ 22


ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుంచి

2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 23, డిసెంబర్ 2025 | 16 పేజీలు





**సొంతగూటికి చేరేందుకు రెబల్స్ ప్రయత్నాలు**

**వ్యతిరేకిస్తున్న ఓటమి చెందిన అభ్యర్థులు**

**పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిన వైనం**

**ఘనంగా నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం**

**స్వీట్లు పంపిణీ, మొదటి సమావేశం నిర్వహణ**

## అధిష్టానం అనుమతికి..

# ప్రదక్షిణాలు




2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో చాలాచోట్ల రెబల్స్ గెలుపొందారు. రిజర్వేషన్ల ప్రకటనతో వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవటం ఎందుకని పోటీలో నిలబడ్డారు. ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడగట్టుకుని ఎన్నికల్లో గెలుపొందారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడంతో ఆగ్రహం చెంది కాంగ్రెస్ పార్టీలోని పలువురు నాయకులు రెబెల్స్ గా పోటీ చేశారు. పార్టీలకతీతంగా ఎన్నికలు జరగడంతో స్థానిక రాజకీయ సమీకరణలను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రతిపక్ష పార్టీల నాయకుల మద్దతు కూడగట్టుకుని సర్పంచులుగా గెలుపొందారు.

రెబల్స్గా గెలుపొందిన వారు నియోజకవర్గస్థాయిలో అధిష్టానాలను కలుస్తున్నారు. శాలువాలు కప్పి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం గుర్రు మంటున్నారు. రెబల్స్ను

ఎక్కువ గ్రామాలలో రెబల్స్ గెలుపొందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతము వారంతా తిరిగి సొంతగూటికి చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. పార్టీ అధిష్టానాన్ని కలుస్తున్నారు. ఏదో ఒక విధంగా పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తుండగా ఓటమిపాలైన అభ్యర్థులు మాత్రం ససేమిరా అంటున్నారు. తమతో పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టించి నష్టపరిచి పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించి రెబల్స్గా పోటీ చేసి గెలుపొంది తమను కాదని పార్టీలోకి ఎలా వస్తారని అంటూ అధిష్టానం ముందు రెబల్స్ను పార్టీలోకి రాని వద్దని అడ్డుపడుతున్నారు. దీంతో పార్టీ అధిష్టానానికి సమస్య తలనొప్పిగా మారింది. రెండు వర్గాలు కాంగ్రెస్కు చెందిన వారు కావడంతో అధిష్టానము ఎవరిని వదులుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఏ ఒక్క వర్గాన్ని విస్మరించిన పక్కకు పెట్టిన జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రభావం చూపుతుందని పార్టీ అగ్ర నాయకత్వం ఆలోచిస్తుంది.

## పదవీ కాలం ముగిసినా..

## అభ్యర్థుల దరి చేరని..

# డిపాజిట్లు



**దారి మళ్లిన ధరవత్తు సొమ్ము**

**లక్షల్లో నిధుల గోల్ మాల్**

**కాకి లెక్కలు కనికట్టు రికార్డులు**

**ఉన్నత అధికారులను తప్పుదారి పట్టించిన క్షేత్రస్థాయి అధికారులు**

**అభ్యర్థులకు డబ్బులు ఇవ్వకపోయినా ఇచ్చినట్లే రికార్డులు**

**కూపి లాగితే అక్రమాలు భారీ స్థాయిలో వెలుగులోకి..**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ముగిసిన పదవీకాలంలో చోటుచేసుకున్న ఆర్థిక అక్రమాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అభ్యర్థుల దరికి చేరాల్సిన డిపాజిట్లు గమ్యం తప్పాయి. ధరవత్తు సొమ్ము దారి మళ్లించబడగా, లక్షల రూపాయల నిధుల గోల్‌మాల్ జరిగినట్లు ప్రాథమికంగా తేలింది. కాకి లెక్కలు, కనికట్టు రికార్డులతో ఉన్నతాధికారులను

2లో..




2లో..

**రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి**

# త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 22

రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

సోమవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి రావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో

## అధిష్ఠానం అనుమతికి ప్రదక్షణాలు

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీలోకి చేర్చుకునేందుకు ఓటమిపాలైన వారి అభిప్రాయాలను తెలుసుకొని సమన్వయం చేసి పార్టీలోకి తీసుకునేందుకు అధిష్ఠానాలు ఆలోచిస్తు న్నట్లు సమాచారం. రెబల్స్ మాత్రం ఆయా మండలాల పార్టీ అధ్యక్షుల చుట్టూ తిరుగుతున్నారు. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తున్న తాము ఎన్నికల్లో పోటీ చేస్తే మద్దతు ఇవ్వకుండా రెబల్స్ గా నిలబడి నష్టపరచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. దీంతో పరిస్థితి తారాస్థాయికి చేరుకుంటుంది. ఈ సమస్యను ఎంతో ఆలోచనతో పరిష్కరించాలని ఏ వర్గానికి ఇబ్బంది కలగకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యోచిస్తుంది. కొంతకాలం వేచి చూసే ధోరణి అవలంబించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల స్థాయి నాయకత్వం ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామపంచాయతీలు 73 మండలాలు ఉన్నాయి. ప్రతి మండలంలో ముగ్గురు నుంచి నలుగురు రెబల్స్ గెలుపొం దారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సంఘటనలు ఉన్నాయి. వీటన్నిటిని లెక్క చేస్తే ఎక్కువ సంఖ్యలోనే రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు అనేది స్పష్టం అవుతుంది. రాష్ట్రంలో 1205 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్రంలో 12,702 గ్రామ పంచాయతీల సర్పంచులు సోమవారము ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ఏకగ్రీవమైన సర్పంచులు కూడా ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా 20 నుంచి 30!! వరకు గ్రామాల్లో రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు అధికార పార్టీలో చేరేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయి అనేది వేచి చూడాల్సిందే. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఓటమిపాలైన వారు మాత్రం పరిస్థితులను జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తున్నారు. రెబల్స్ అధికార పార్టీలో చేరాలంటే కొంత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోమవారము గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేశాయి. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచులు తమ సీట్లలో ఆసీనులయ్యారు. సూర్యాపేట జిల్లా లో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా నూతన పాలకవర్గాల ప్రమాణస్వీకారం జరిగింది. మొదటి సమావేశాన్ని కూడా నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఇక గ్రామాల్లో సమస్యల పరిష్కారం పై నూతన పాలకవర్గాలు ఫోకస్ పెట్టనున్నాయి. కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు మోక్షం కలగనుంది. సర్పంచులు ఉత్సాహంగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పలు గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు కూడా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలకు రంగులు వేయడంతో నూతన శోభను సంతరించుకున్నాయి.

## పదవీకాలం ముగిసినా.. అభ్యర్థుల దరికి చేరని డిపాజిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

తప్పుదారి పట్టించిన క్షేత్రస్థాయి అధికారులు, అభ్యర్థులకు డబ్బులు ఇవ్వకపోయినా ఇచ్చినట్లుగా రికార్డుల్లో చూపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కూపీ లాగితే ఈ వ్యవహారంలో అక్రమాలు భారీ స్థాయిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. పూర్తి స్థాయి విచారణ చేపడితే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల భద్రతా డిపాజిట్ల (డిపాజిట్ అమౌంట్) వ్యవహారంలో భారీగా నిధుల గోల్‌మాల్ జరిగినట్లు బలంగా ఆరోపణ వినిపిస్తున్నాయి .అభ్యర్థులకు చేరాల్సిన ధరవత్తు సొమ్ము దారి మళ్లిపోయినట్లు ఆధారాలు చెబుతున్నాయి. ఎన్నికల అనంతరం తిరిగి చెల్లించాల్సిన డిపాజిట్లు చాలా మంది అభ్యర్థుల దరికి చేరకపో వడం అనుమానాలకు తావిచ్చింది. ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటేడబ్బులు ఇవ్వకపో యినా ఇచ్చినట్లుగా అధికారిక రికార్డుల్లో నమో దు చేయడం. క్షేత్రస్థాయి అధికారులు 'కాకి లెక్క లు' వేస్తూ కనికట్టు రికార్డులతో ఉన్నతా ధికారులను తప్పుదారి పట్టించినట్లు సమాచారం.

### రికార్డుల్లోనే చెల్లింపులు...

ఎన్నికల సమయంలో వందల మంది అభ్యర్థులు వివిధ స్థానాలకు పోటీ పడి భద్రతా డిపాజిట్లు జమ చేశారు. ఫలితాల అనంతరం నిబంధనల ప్రకారం ఆ డిపాజిట్లు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే పలువురు అభ్యర్థులు తమకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందలేదని వాపోతున్నారు. అధికారిక ఫైల్స్‌లో మాత్రం "డిపాజిట్ రీఫండ్ పూర్తయిందని స్పష్టమైన ఎంట్రీలు ఉండడం గమనార్హం.ఇదంతా పక్కా ప్రణాళికతో జరిగిన అక్రమంగా అనుమానిస్తున్నారు.

### లక్షల్లో నిధుల గోల్‌మాల్...

2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ,వార్డు సభ్యుల ,ఎంపీటీసీ ,జడ్పీటిసి స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు ధరావత్ సొమ్మును ఎన్నికల అధికారులకు చెల్లించారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1740 గ్రామపంచాయతీలకు, 71 జడ్పిటిసి స్థానాలకు 350 మంది, 761 ఎంపీటీసీ స్థానాలకు సుమారుగా 2300 మంది అభ్యర్థులు పోటీపడ్డారు . అదే సర్పంచ్ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో 2115 మంది ,వార్డు స్థానాలకు 13 529 మంది, యాదాద్రి జిల్లాలో సర్పంచ్ స్థానాలకు 984 మంది, వార్డు స్థానాలకు 6869 మంది,సూర్యాపేట జిల్లాలో సర్పంచ్ స్థానాలకు 925 మంది, వార్డు స్థానాలకు 6629 మంది పోటీపడ్డారు .సూర్యాపేట జిల్లాలో 23 జడ్పిటిసి స్థానాలకు, 235 ఎంపిటిసి స్థానాలకు ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటి సి స్థానాలకు ,177 ఎంపీటీసి స్థానాలకు, నల్లగొండ జిల్లాలో 31 జడ్పిటిసి స్థానాలకు ,761ఎంపిటిసి స్థానాలకు 2020 మే 4 ,10, 14 తేదీల్లో ఎన్నికలు నిర్వహించారు . ఇదిలా ఉంటే ఎస్సీ ఎస్టీ బీసీ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు సర్పంచ్ లుగా పోటీ చేస్తే ధరావత్ సొమ్ము కింద రూ.1000 ,ఇతరులు 2 వేలు, అదే వార్డు స్థానాలకు ఎస్సీ, ఎస్టీ ,బీసీలు సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు రూ.250 ,ఇతరులు రూ.500 చొప్పున ,అదే ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తే ఎస్సీ ,ఎస్టీ ,బీసీలు రూ.1250 ,ఇతరులు రూ.2500 రూపాయలు ,అదే జడ్పిటిసి ఎన్నికల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ అభ్యర్థులు పోటీ చేస్తే రూ.2500, ఇతరులు పోటీ చేస్తే రూ. 5000 చొప్పున ధరావత్ డిపాజిట్ కింద ఎన్నికల అధికారులకు చెల్లించి నామినేషన్లను దాఖలు చేశారు. ఇదిలా ఉంటే ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ప్రభుత్వ నిర్దేశించిన ఓట్ల శాతాన్ని సాధించిన అభ్యర్థుల అందరికీ ధరావత్ కింద చెల్లించిన డిపాజిట్ డబ్బులను చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అనేక మండలాల్లో ఎన్నికల పోటీ చేసి ప్రభుత్వ నిర్దేశించిన ఓట్ల శాతాన్ని సాధించిన అభ్యర్థులకు డిపాజిట్ డబ్బులు చెల్లించక పోయిన చెల్లించినట్లు ఏకంగా సదరు అభ్యర్థుల సంతకాలను తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేశారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గతంలో ఇటువంటి ఆరోపణలు జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో డిసెంబర్ 14, 2020 న జిల్లా పరిషత్ సీఈవో లేఖ నెంబర్ బి1/ ఎంపిటిసి/ జడ్పిటిసి/ 2020 ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి పూర్తిస్థాయి నివేదిక పంపించాలని క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన దారి మళ్లిన ధరావత్ సొమ్ము లెక్కలు తేల్చకుండానే మరుగున పెట్టారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా పోటీ చేసిన అభ్యర్థులు పోలింగ్ అయిన ఓట్లలో 1/8 వంతు ఓట్లు సాధించిన అభ్యర్థులందరికీ తిరిగి డిపాజిట్ సొమ్ము పోలింగ్ ఫలితాలు ప్రకటన అనంతరం 30 రోజుల్లోపు చెల్లించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉండగాఅభ్యర్థుల సంఖ్య, ఒక్కొక్కరి డిపాజిట్ మొత్తాన్ని లెక్కిస్తే మొత్తం లక్షల రూపాయలు దారి మళ్లినట్లు అంచనా. మండల స్థాయిలో చిన్న మొత్తాలుగా కనిపించినా, జిల్లా స్థాయిలో కలిపి చూస్తే భారీ మొత్తమే. ఈ నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి ఖాతాల్లోకి చేరాయి? అన్న ప్రశ్నలు ఇప్పుడు అధికార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.క్షేత్రస్థాయి అధికారుల పాత్రపై అనుమానాలుఈ వ్యవహారంలో క్షేత్రస్థాయి అధికారులు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. అభ్యర్థుల సంతకాలు నకిలీగా పెట్టడం, చెల్లింపులు చేసినట్లు ఫైళ్లలో నమోదు చేయడం, పైస్థాయికి తప్పుడు నివేదికలు పంపడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు బదిలీ అయిపోవడంతో, మరికొందరు పదవీకాలం ముగియడంతో బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.కూపీ లాగితే భారీ అక్రమాలు బయటపడే అవకాశాలు లేకపోలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఇప్పటికే కొందరు బాధిత అభ్యర్థులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒకసారి సమగ్ర ఆడిట్, బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, సంతకాల పరిశీలన చేపడితే.. మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం డిపాజిట్ల వ్యవహారానికే పరిమితం కాకుండా, ఇతర ఎన్నికల వ్యయాలకూ విస్తరించే ప్రమాదం ఉందన్న చర్చ సాగుతోంది.ఉన్నతాధికారుల స్పందన ఏమిటి?ఈ అంశంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు అంతర్గతంగా సమాచారం సేకరిస్తున్నారని తెలిసింది. అయితే ఇప్పటివరకు అధికారికంగా ప్రకటన మాత్రం వెలువడలేదు. బాధ్యులపై చర్యలు ఉంటాయా? లేక ఫైళ్లకే పరిమితమవుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.అభ్యర్థుల డబ్బులతో ఆడుకున్న ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేలాలంటే స్వతంత్ర విచారణ తప్పనిసరి అన్న డిమాండ్ పెరుగుతోంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన ఎన్నికలకే మచ్చ పడేలా చేసిన ఈ అక్రమాలపై ప్రభుత్వం, ఎన్నికల యంత్రాంగం ఎలా స్పందిస్తుందో చూడాలి.




## రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాటు, ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, స్పెషల్ ఈఆర్వో వెంకటేశ్వర్లు, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, కనగల్ తాసిల్దార్ పద్మ ,తిప్పర్తి తహసిల్దార్ రామకృష్ణ,తదితరులు హాజరయ్యారు.

## ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)



దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి నిర్లక్ష్యం లేకుండా ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ఈ సోమవారం ప్రజావాణిలో (53 ) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 26, తక్కిన 27 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం సోమవారం వెలుగు చూసింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ రైల్వేస్టేషన్ కీ మాన్ శ్రవణ్ కుమార్ సోమవారం లైన్ చెకింగ్ చేస్తున్న క్రమంలో స్టేషన్ కి 150 మీటర్ల దూరంలో ఓ వ్యక్తి మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు మరణించిన వ్యక్తి కి సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరకలేదు. మృతుని వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని, శరీరం పై. నలుపు రంగు జీన్స్, తెలుపు నీలం రంగు గీతల అంగీ ధరించి ఉన్నట్లు తెలిపారు. అతని చేతి పై ఐ లవ్ యు రాజ్, వెంకటేష్, లోకేష్ అన్న టాటూ మార్క్ ఉందన్నారు. రెండు రోజుల క్రితమే చనిపోయినట్లుగా గుర్తించి మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రి మార్చురి కి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712670189, 8712670151 నంబర్ల కు సమాచారమివ్వాలని కోరారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## నేరాలు-దారుణాలు

## కొర్రోని తండా నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం



కొండమల్లేపల్లి, 22డిసెంబర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొర్రోనితండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్‌నాయక్, ఉపసర్పంచ్ కొర్ర నాగరాజ్‌నాయక్ తో పాటు వార్డుసభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలక వర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందరికీ అందేలా సమిష్టిగా కృషి చేస్తామని నూతన సర్పంచ్ ,ఉపసర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి వార్డు సభ్యులను కలుపుకొని పారదర్శక పాలన అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ వేణుధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాధురి, గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్‌తోపాటు నాయకులు, తెలిపారు.

## జాల వెంకన్న యాదవ్ ప్రమాణ స్వీకారం.



చండూరు రూరల్, 22డిసెంబర్, ప్రభాతవార్త:

చొప్పరివారిగూడెం గ్రామ సర్పంచిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జాల వెంకన్న యాదవ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మోలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.

## బెట్టేతండా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన బుజ్జి

పాలకవీడు, డిసెంబర్, 25, ప్రభాతవార్త



పాలక వీడు మండలం బెట్టె తండా సర్పంచ్ గా మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్ వార్డు సభ్యులతో కలిసి సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో జడ్పీటీసీ గా గెలిచి పాలకవీడు మండలంలోని గ్రామాలను పౌరసరఫరాలు, మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో అనేక నిధులు మంజూరు చేయించి అభివృధి చేశామని ఇప్పుడు మళ్ళీ మా గ్రామ పంచాయతీ ప్రజలు నన్ను నమ్మి మరొక్కసారి సర్పంచ్ గా ఎన్నిక చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిషన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్ లో ప్రమాదవశాత్తు కూలీ మృతి.

హుజుర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

హుజుర్ నగర్ రైస్ మిల్ లో పొట్టు లోడ్ చేస్తుండగా లారీ పై నుంచి పడి బిహార్ కు చెందిన రాజ్ కుమార్ దాస్ (26) మృతి... పొట్టు లోడ్ చేస్తుండగా లారీ పై నుంచి పడి బిహార్ కు చెందిన రాజ్ కుమార్ దాస్ (26) మృతి...



## భర్తతో గొడవపడి మహిళ అదృశ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



భర్తతో గొడవపడి మహిళ అదృశ్యం అయిన విషయం సోమవారం మండల పరిధిలోని గూడూరు గ్రామంలో వెలుగు చూసింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు గిరిజ కి గూడూరు గ్రామానికి చెందిన ధారా సంతోష్ తో పదేండ్ల క్రితం పెండ్లి జరగ్గా, వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. కుటుంబ విషయంలో నెల రోజులుగా భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 20న భర్తతో గొడవ పడిన గిరిజ తన పుట్టింటికి వెళ్తున్నట్లు చెప్పి బయటకు వెళ్ళింది. రెండు రోజులైనా కూతురు జాడ దొరక్కపోవడంతో గిరిజ తండ్రి మెరుగు వసంత కుమార్ సోమవారం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు.

## ఇడికూడ గ్రామ సర్పంచ్‌గా రమాదేవి ప్రమాణ స్వీకారం..



చండూరు రూరల్, 22డిసెంబర్, ప్రభాతవార్త:

ఇడికుడ గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్‌రెడ్డి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. పాల్వాయి రమాదేవి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన గెలుపుకు కారణమైన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ నెంబర్లు గ్రామప్రజలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నూతన సర్పంచ్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఐ సర్పంచ్‌ను,వార్డ్ మెంబర్లను సన్మానించిన పల్లా

చండూరు రూరల్, 22డిసెంబర్, ప్రభాతవార్త:

కస్తాల గ్రామ సిపిఐ పార్టీ సర్పంచ్ లేదన్న సత్యంను సోమవారం పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చండూరు మండలంలో ఉపసర్పంచులుగా ఎన్నికైన ధోని పాములలో తిప్పర్తి రాములు, పుల్లెంలలో సిహెచ్ ఉషయ్య, కస్తాలలో గంట స్వర్ణ, కొండాపురంలో గడ్డం యాదయ్యలతోపాటు సిపిఐ వార్డ్ మెంబర్లను సన్మానించారు. ఈ. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్, గంట రమేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, ఇరిగి సంజీవ, శివర్ల లింగస్వామి, జోగు రమేష్, పల్లె నరసింహా, తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు



కొండమల్లేపల్లి, 22డిసెంబర్, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లిలోని 27 గ్రామ పంచాయతీలకు సోమవారం నూతన సర్పంచ్‌లు పదవి బాధ్యతలు చేపట్టారు. కొండమల్లేపల్లి సర్పంచ్‌గా పసునూరి యుగేందర్‌రెడ్డి, గౌరికుంట సర్పంచ్‌గా రమావత్ దీప్‌లాల్, గుమ్మడవెల్లి సర్పంచ్‌గా ఆదిరాల సుమలత నరేష్, చిన్న అడిశర్లపల్లి సర్పంచ్‌గా పందుల వెంకటయ్యగౌడ్, కేశ్య తండా సర్పంచ్‌గా రమావత్ రాజు, గుర్రపుతండా సర్పంచ్‌గా రమావత్ సేవా నాయక్, కొత్తబావి తండా సర్పంచ్‌గా జబ్బు జంగమ్మ, దంజిలాల్ తండా రమావత్ రాము, గన్యనాయక్‌తండా సర్పంచ్‌గా రమావత్ గోజి, చెన్నారం సర్పంచ్‌గా రమావత్ తులసిరాం, కొల్‌ముంతల్‌పహాడ్ సర్పంచ్‌గా సర్పంచ్ తులసిరాం, సర్పంచ్‌గారమావత్ సరస్వతి రవి నాయక్, చింతకుంట్ల సర్పంచ్‌గా కావటి వెంకటేష్, దోనియాల సర్పంచ్‌గా ఇరిగి రామకృష్ణ, చింతచెట్టు తండా సర్పంచ్‌గా నేనావత్ రమేష్, కొర్రతండా సర్పంచ్‌గా కొర్ర బుజ్జి, ఫకీర్‌పురం సర్పంచ్‌గా జువ్వ నాగమణి సత్తయ్య, పెండ్లిపాకల బోయిన శేఖర్, దేవరోనితండా సర్పంచ్‌గా ఇస్లావత్ సరిత, చెన్నమనేనిపల్లి సర్పంచ్‌గా కత్తుల శ్రీపతి, రమావత్ తండా సర్పంచ్‌గా రమావత్ మోతి లాల్, జానిగాని తండా సర్పంచ్‌గా రమావత్ అలివేలు, అంబోతు తండా సర్పంచ్‌గా అంగోతు సుగుణ సుకన్య, వర్ధమానుగూడెం సర్పంచ్‌గా మూడావత్ ప్రణీత, వద్య తండా సర్పంచ్‌గా నేనావత్ లక్ష్మి, రామునిగుండ్ల సర్పంచ్‌గారమావత్ సంగీత, గాజీనగర్ సర్పంచ్‌గా పార్వతమ్మ, గుడితండా సర్పంచ్‌గా నేనావత్ కృష్ణలు ప్రమాణస్వీకారం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం..

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నేడు మండల పరిధిలోని అమరవరం సబ్ స్టేషన్ లో కొత్త ఫీడర్ బ్రేకర్ అమర్చుట కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ రాంప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు .అమరవరం, శ్రీనివాసపురం ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలి కోరారు.

# గ్రామపంచాయతీలో ఏడేళ్ల తర్వాత పాలకవర్గం కొలువుదీరింది



**అనంతగిరి డిసెంబర్ 22 ప్రభాత వార్త:** గ్రామపంచాయతీలో ఏడు సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు సోమవారం తమ బాధ్యతలను స్వీకరించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలో గల 20 గ్రామపంచాయతీలలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సర్పంచ్ ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేపించారు. అనంతరం సర్పంచులు తమ కుర్చీలలో ఆసీనులై బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజాప్రతినిధులను స్థానికులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మండల పరిధిలోని సర్పంచులుగా ఎన్నుకోబడిన తమ పాలకవర్గ సభ్యులతో కలిసి అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఏకగ్రీవం చేసిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీలను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీలు ఇచ్చారు.

# ఉపాధి పథకాన్ని నీరుగార్చే బిల్లు ఉపసంహరించుకోవాలి



**నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో ప్రవేశపెట్టినజి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లునుఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు కాపీలని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని, ఈ బిల్లు దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఉన్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం, వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాజీ వైఎస్ ఎంపిపి కొరట్ల శ్రీనివాస్ ఎస్కె లతీఫ్ బాబు, బీరవల్లి సుధాకర్ రెడ్డి ,సీతారాం రెడ్డి, అలంతుల కృష్ణయ్య, మల్లెల ఎంకన్న, కాసాని వినోద్, వీరబాబు కృష్ణ ,కళ్యాణ్, శ్రీను ఎల్లయ్య పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం



**నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండలంలోని 16 గ్రామపంచాయతీలలో సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నడిగూడెం సర్పంచిగా దున్న శ్రీనివాస్, వేణుగోపాలపురం సర్పంచ్ గా సోమయ్య, చెన్నకేశవపురం సర్పంచ్ గా గోసుల రాజేష్, రామాపురం సర్పంచ్ గా బూత్కూరి వెంకటరెడ్డి, ఈకే పేట సర్పంచిగా దొడ్డి నరసింహారావు, రత్నవరం సర్పంచిగా దాట్ల నాగేశ్వరరావు, సిరిపురం సర్పంచ్ గా వెంపటి రామారావు, వల్లపురం సర్పంచ్ గా కేసగాని సరిత లక్ష్మణ్ గౌడ్, నారాయణపురం సర్పంచ్ గా అట్లూరి పుష్పావతి, బృందావనపురం సర్పంచ్ గా కంభంపాటి సరిత, చాకిరాల సర్పంచిగా చిర్రా రమ్య, ఈకేపేట తండ సర్పంచిగా ధారావత్ వరలక్ష్మి, రామచంద్రాపురం సర్పంచ్ గా చక్రాల ఉమా, శ్రీరంగాపురం సర్పంచిగా పార్టీ పాటిబండ్ల రుక్మిణి, తెల్లబెల్లి సర్పంచిగా విమల పంగు సరోజినీ ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టి సర్పంచుల సీట్లో ఆసీనులయ్యారు. ప్రమాణ స్వీకారం చేయగానే రిజిస్టర్లలో సంతకాలు చేశారు. గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారోత్సవాన్ని చేపట్టారు. గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని నూతన పాలకవర్గాలు హామీ ఇచ్చాయి. పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకపోతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. నూతన పాలకవర్గాలను పట్టు శాలువలతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ( నాయకులు పాల్గొన్నారు.

# మునగాల లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలి

**మునగాల ,డిసెంబరు 22, ప్రభాతవార్త:** మునగాల లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలని యువత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యం దేశప్రజలకు ఇచ్చిన అతిపెద్ద ఆయుధం ఓటు హక్కు, అలాంటి ఓటు హక్కుఅనే వజ్రాయుధంతో ఎన్నికలు జరుగుతున్నాయి అన్నారు. ఈ నేపథ్యం లో మునగాల గ్రామం లో డిసెంబర్ 14న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసి మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా వేట నాగలక్ష్మి శివాజీని ఎన్నుకో గా, తీర్పు ను తారుమారు చేశారన్నారు. అధికార పార్టీ నాయకులు కావాలని కుట్రలు పన్ని, ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన సర్పంచ్ స్థానాన్ని వారికున్న అధికార బలం తో కొనుగోలు చేసి అర్థరాత్రి వేళ బెదిరించి పోలీసు బలగాల ను రంగంలోకి దింపి అధికారుల సహాయంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచామని ప్రకటించు కోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. అక్రమ పద్ధతిలో సర్పంచ్ పదవి ని కొనుగోలు చేసి నేడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించిన అధికార పార్టీ ఆగడాలను ఖండిస్తూ శాంతి యుతంగా వినతి పత్రం అందించినట్లు తెలిపారు. మునగాల గ్రామంలో డిసెంబర్ 22 న సోమవారం ద్రోహ దినంగా నిర్వహిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన ప్రభుత్వ యంత్రాంగం పై చర్యలు తీసుకునేంత వరకు తమ పోరాటాన్ని విరమించ చేసేది లేదన్నారు ఈ కార్యక్రమం లో వేట అశోక్, గడ్డం వినోద్, పొన్నాల అంజి, గడ్డం విజయ్, బత్తిని ఉమశంకర్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఐదవ తరగతి లో ప్రవేశానికి దరఖాస్తులు

**నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను తెలంగాణ ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 22న నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డిసిఓ సిహెచ్. పద్మ తెలిపారు. ఐదవ తరగతిలో కొత్త అడ్మిషన్ల నిమిత్తం 6,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలని తెలిపారు. 2026 జనవరి 21 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, విద్యార్థి ఫోటో, విద్యార్థి సంతకం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జత చేసి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ మొబైల్ నెంబర్స్ ను కూడా దరఖాస్తు ఫారంలో పేర్కొనాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థల్లో(ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలు ) లో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు రుసుము 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. చెల్లించి ప్రవేశ పరీక్ష వచ్చే ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఎగ్జిబిషన్ పరిశీలించారు. జాతీయ గణిత దినోత్సవ ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, సునీత, గణిత ఉపాధ్యాయులు సుజాత, కవిత, హసీనా, శైలజ పాల్గొన్నారు. నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గణితంలో ప్లస్ మైనస్ ఈక్వల్ టు డివైడెడ్ బై వంటి గుర్తుల ఆకారంలో తోపాటు గణిత దినోత్సవం ఆంగ్ల అక్షరాల్లో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ బుస్సా మహేష్ మాట్లాడుతూ నిజజీవితంలో గణితం ఉపయోగం ఎంతో ఉందని విద్యార్థులు సులభతరంగా గణితాన్ని అవగాహన చేసుకోవాలన్నారు. గణితం ఉపాధ్యాయుడు సిరాజ్ సైదులు రాంబాబు వీర కుమారి రజియా లక్ష్మి మల్లిక భవాని నాగమణి సాజిదా స్వప్న శిరీష జ్యోతి విజయ నిషిత పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ నాయక్ లెక్చరర్లు తేజశ్రీ, కృష్ణ, మహేష్, ఉపేందర్, ఈశ్వర్, నగేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి



**నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం గ్రామంలో సీజన్లో సాగుచేసిన నాట్లు వేసిన వరి భూములను సోమవారం వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ పరిశీలించారు. నేటి యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. కలుపు నివారణ చర్యలను చేపట్టాలన్నారు. అధిక దిగుబడి సాధనకు తెగుళ్ల సోకితే తీసుకోవా ల్సిన నివారణ చర్యలను రైతులకు వివరించారు. కలుపు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రేణుక, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**పెద్దవూర, డిసెంబర్ 22 ప్రభాత వా**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీ, వ్యాసరచన, రంగోలి, పాటల పోటీలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డు బహుమతిగా అందజేశారు. విద్యార్థులు క్విజ్ లో లిఖిత అండ్ టీం సెకండ్ ఆంజనేయులు అండ్ టీం రంగోలిలో 9వ, 8వ విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి,



శంకర్, అరవింద్ రెడ్డి, సైదులు, అలివేలు, శ్రీనివాస్ రెడ్డి, రూపా రెడ్డి, భవాని, రాములు, శ్రీనివాస్, దుద్యా, భాస్కర్, గౌతమ్, అనిల్ పాల్గొన్నారు.

## పంచాయతీ పాలన పగ్గాలు చేపట్టిన నూతన పాలకవర్గాలు

**త్రిపురారం,డిసెంబర్ 22.**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14 నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పంచాయితీ పాలకవర్గాలు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గాల పదవీ స్వీకార ప్రమా ణ కార్యక్రమానికి నియమితులైన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గత నెల 30 నుండి ఈ నెల రెండు వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా నామినేషన్ లో ఉపసంహరణ నాటికి ఎనిమిది గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికకాగా మిగిలిన 24 గ్రామ పంచాయతీలకు ఈనెల 14న ఎన్నికల నిర్వహించి అదే రోజు ఫలితాలను విడుదల చేసి సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. సోమవారం నిర్వహించిన పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ



కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి సర్పంచ్ బై రం లక్ష్మీ మ్మ కృష్ణతో, తహశీ ల్దార్ గాజుల ప్రమీల లోక్యా తండా సర్పంచ్ గా నేనావత్ జ్యోతి కాంతారావు, అంజనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ మాటూరు సర్పంచ్ గా ధనావత్ వెంకట్రాం నాయక్, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ బొర్రాయి పాలెం సర్పంచ్ గా రాయన బోయిన పుల్లయ్య యాదవ్ , ఏ ఆర్ ఐ సంతోష అన్నారం సర్పంచిగా చిత్రం శివమ్మ, ఎంఈఓ రామావత్ రవి నాయక్ పెద్ద దేవులపల్లి సర్పంచ్ గా గుండెబోయిన వెంకటేశ్వర్లు లతో పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## వ్యవసాయ రంగం లో నూతన ఆవిష్కరణలకు నాంది

**త్రిపురారం,డిసెంబర్ 22. ప్రభాతవార్త:.**

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వ్యవసాయ రంగంలో విప్లవకమైన మార్పులకు నాంది పలికి వ్యవసాయ పెట్టుబడిన తగ్గించుకొని సమయం ఆదా కూలీల కొరత నివారించేందుకు డ్రోన్ల వినియోగం పెంచాలని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో అభ్యుదయ రైతులు కంచి సోమయ్య వ్యవసాయ క్షేత్రంలో జోల ద్వారా వరి విత్తనాలను వెదజల్లే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వరి విత్తనాలు నేరుగా వెదజల్లడంతో పాటు గుళికలు ఘనపు మందులు, పురుగు మందులను పిచ్చికారీ చేయడం ద్వారా సమయం ఆదావటంతో పాటు సాగు ఖర్చులుతగ్గడం తో అధిక లాభాలు గడించవచ్చు న్నారు. డ్రోన్ల ద్వారా వరి విత్తనాలు వె ద జల్లే ప్రత్యక్ష ప్రదర్శనతో రైతులు అవగాహన పెంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఏ. రాములమ్మ, సర్పంచ్ వ ట్టి కోటి మధు, రాగం మల్లయ్య, రెడ్డి సత్యనారాయణ, వేముల నాగయ్య, చిట్టెపు నాగిరెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజం జయంతి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

హాలియా న్యూ కిడ్స్ స్కూల్ లో శ్రీనివాస్ రామానుజన్ జన్మదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనాది శ్రీలత రవీందర్ శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత సైన్స్ పేర్ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజం గణిత శాస్త్ర అభివృద్ధి కి ఎంత గానో కృషి చేశాడని, సంఖ్య శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నలు మొదలగు వాటి అభివృద్ధి గురుంచి ఎంత గానో కృషి చేశాడాని అన్నారు. 32 సంవత్సరాల వయస్సులో మృతి చెందినప్పటికి గణిత శాస్త్రం లో 3900 సమస్య లకు పరిష్కరించాడని తెలిపారు. పాఠశాల దశలోని విద్యార్థులు శ్రీనివాస రామానుజమ్ ను ఆదర్శంగా తీసుకోని గణిత శాస్త్రం పై అవగాహన పెంచుకోవాలి అన్నారు. గణిత సైన్స్ పేర్ లో చక్కటి ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు మండలంలో సర్పంచుల ప్రమాణ స్వీకారం

**గుర్రంపోడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండలంలో 38 గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. 38 గ్రామపంచాయతీలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గుర్రంపోడు సర్పంచ్ గా జాల యాదయ్య, ఉప సర్పంచ్ గా మేకల కోటిరెడ్డి, చామలేడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుండెబోయిన శారద కిరణ్ కుమార్, పిట్టల గూడెం సర్పంచ్ గా సునీత జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ గా మారపాక అంబేద్కర్, నడి కూడ గ్రామ సర్పంచ్ గా దాసరి ముత్తమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ గా టంగుటూరి సాయికుమార్, మోసంగి సర్పంచ్ గా పిల్లి ఉమారాణి అభినయ్, ఉప సర్పంచ్ గా కోట్ల సుప్రియ, ఆమలూరు సర్పంచ్ గా మేకల రమణ సత్యనారాయణ, బొల్లారం సర్పంచ్ గా రాంబాబు రావు, కొప్పోలు సర్పంచ్ గా మారపాక శంకర్, లక్ష్మీ మ్రదేవి గూడెం సర్పంచ్ గా సల్వాది సరస్వతి నగేష్, కోయగూరవాణి బావి సర్పంచ్ గా ముసుకు రాజ్యలక్ష్మి మ్మ, చామలోని భావి సర్పంచ్ గా చెవు రమేష్, చింతగూడెం సర్పంచ్ గా గంగలి కృష్ణ, కాల్వపల్లి సర్పంచ్ గా పంగ కళమ్మ, పోచంపల్లి సర్పంచ్ గా జిన్నాయి జింత సర్పంచ్ గా వడ్లమాల పుష్పలత, సుల్తాన్ పురం సర్పంచ్ గా వాడపల్లి శివ, పాశం వారి గూడెం సర్పంచ్ గా మా రెడ్డి అలివేలు నరసింహారెడ్డి, తేనెపల్లి సర్పంచ్ గా కోట్ర రామాంజనేయులు, పాల్వాయి సర్పంచ్ గా బైరెడ్డి సత్యనారాయణ,మునీంఖాన్ గూడెం సర్పంచిగా బొడ్డుపల్లి రాజు, వెంకటాపురం సర్పంచ్ గా మల్లోజు రామాచారి, మక్కపల్లి సర్పంచ్ గా అందుగుల శ్రీనయ్య, గాసిరాం తండా సర్పంచ్ గా మెగావత్ మోహన్,తేనెపల్లి తండా సర్పంచ్ గా వడిత్య రజిత జవహర్ లాల్, జూనూతల సర్పంచ్ గా మారపాక వసంతలక్ష్మి మ్మ, తానేదార్ పల్లి సర్పంచ్ గా కంచర్ల యాదమ్మ, కాచారం సర్పంచ్ గా మద్ది మాధవరెడ్డి, మైలాపురం సర్పంచ్ గా కట్టా వెంకట్ రెడ్డి, బుడ్డ రెడ్డిగూడెం సర్పంచ్ గా సింగం బాలకృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు.

## ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన పలు గ్రామాల సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. పల్లివాడలో ఆ పార్టీ బలపరిచిన కంభంపాటి శ్రీనివాస్, అలాగే బోగారంలో కూనూరు సాయికుమార్ గౌడ్, వెల్లంకిలో ఇడెం రాధా శ్రీనివాస్ , ఇంద్ర పాలనగరంలో గర్దాసు విక్రం లతోపాటు తదితర సర్పంచుల ప్రమాణ స్వీకారం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, ఆ పార్టీ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు




## పిఎం శ్రీ ఎక్స్ పోజర్ విజిట్ లో సాగర్ కు పెరిగిన సందర్శకులు



**నాగార్జునసాగర్, ప్రభాతవార్త డిసెంబర్,22**

పీఎం శ్రీ ఎక్స్ పోజర్ విజిట్ లో భాగంగా బుద్ధ వనం సందర్శించే పాఠశాలల విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగిందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. పీఎం శ్రీ ఎక్స్ క్లూజివ్ విజిట్ విభాగంలో నాగార్జునసాగర్, బుద్ధవనం మొదలగు పర్యాటక ప్రదేశాలను చేర్చి ప్రాథమిక ఉన్నత స్థాయి విద్య పాఠశాలల విద్యార్థులు బుద్ధవనం, నాగార్జునసాగర్ లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ కు బుద్ధవనం ప్రాజెక్టు తరఫున వినతిపత్రం సమర్పించామన్నారు. దీనికి స్పందించిన సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారులకు పాఠశాలల విద్యార్థులు పి ఎం శ్రీ ఎక్స్పోజర్ విజిట్లో భాగంగా నాగార్జునసాగర్, బుద్ధవనాన్ని సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ కు బుద్ధవనం ప్రాజెక్టు తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కారణంగానే వారం రోజులుగా నాగార్జునసాగర్ ను,బుద్ధవనాన్ని అధిక సంఖ్యలో విద్యార్థులు సందర్శిస్తున్నారని తెలిపారు. నాగార్జునసాగర్ బుద్ధవనం లాంటి పర్యటక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించడం ద్వారా విద్యతోపాటు సాంస్కృతిక చారిత్రక అనుభవాలను పెంపొదించుకోగలుగుతారని ఆయన తెలిపారు. బుద్ధవనం సందర్శించే పాఠశాల విద్యార్థులకు ఎంట్రెన్స్ టికెట్లలో 50!! రాయతీ ఇస్తున్నట్లుగా వారు తెలిపారు.

## సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 22 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్‌గా మామిడి శ్రీను, అలాగే వార్డ్ సభ్యులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో గోపీ, కార్యదర్శి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చిస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ దంపతులు తమ తల్లిదండ్రులు సుబ్బయ్య మేఘ మాల జ్ఞాపకార్థంగా ప్రజలకు మినరల్ వాటర్ మూడు రూపాయలకే అందిస్తానని ప్రకటించగా, గ్రామవాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామవాసులు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి మంచి పేరు సంపాదించుకోవాలని ఆశీర్వదించారు.

## ఇండియన్ ఆర్మీలో హాలియా ఆకాంక్ష విద్యార్థి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష స్కూల్ లో పదో తరగతి (2020 21) పూర్తి చేసుకుని ఆర్మీ ఉద్యోగమే లక్ష ్యంగా ఎంచుకొని పంజాబ్ రెజ్మెంట్లో ఉద్యోగాన్ని సాధించిన ఆకాంక్ష స్కూల్ విద్యార్థి జానపాటి గణేష్ ను పాఠశాల యాజమాన్యం సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు, ప్రిన్సిపల్ మోదాల రవీందర్, తి.రీ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయ బృందం జానపాటి గణేష్ ను అభినందించారు.

## వెంకెపల్లి సర్పంచిగా సంగీత ప్రమాణ స్వీకారం



మర్రిగూడ మండలం, డిసెంబర్ 22:ప్రభాతవా

వెంకెపల్లి గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన గును గంటి సంగీత నరసింహ గౌడ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గునుగంటి సంగీత నరసింహ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన గెలుపుకు కారణమైన వెంకేపల్లి గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అందించిన శుభాకాంక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.

## గట్టుప్పల పాలకవర్గం ప్రమాణ స్వీకారం



మర్రిగూడ (గట్టుప్పల్)డిసెంబర్ 22ప్రభాతవా

గ్తట్టుప్పల మండలం గట్టుప్పల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు గురువారం ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ గ్రామ ప్రత్యేక అధికారి, మండల తహసీల్దార్ కె. రాములు నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ నామని జగన్నాథం మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, అందరి సహకారంతో గట్టుప్పల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి గ్రామస్తులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పందన ఫౌండేషన్ తరపున ఇడెం శ్రీనివాస్ గట్టుప్పల గ్రామపంచాయతీకి ఒక అంబులెన్స్‌ను బహుకరించడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ కె. రాములు, పంచాయతీ కార్యదర్శి ఎం.డి. షఫీ, నూతన పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖుదాబక్షపల్లి సర్పంచిగా జయలక్ష్మి ప్రమాణ స్వీకారం

మర్రిగూడ మండలం, డిసెంబర్ 22:ప్రభాతవా



ఖుదాబక్షపల్లి గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన పందుల జయలక్ష్మి పాండు గౌడ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పందుల జయలక్ష్మి జయలక్ష్మి పాండు గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన గెలుపుకు కారణమైన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అందించిన శుభాకాంక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మృతి...



చండూరు రూరల్, 22డిసెంబర్, ప్రభాతవార్త:

బోయపల్లి సురేందర్ అకాలమరణం ఊహించనిదని, కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చండూర్ మండలం తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయ సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసేరోజే తండ్రి సురేందర్ మరణించచడం బాధాకరమని అన్నారు. సోమవారం విషయం తెలియగానే ఎమ్మెల్యే తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్‌ను, ఇటీవల పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన బోయపల్లి సురేష్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అకాల మరణానికి చింతిస్తూ మాజీ సర్పంచ్‌గా పనిచేసిన బోయపల్లి సురేందర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ గుడి చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, సాపిడి రాములు నల్ల గంటి మల్లేష్, పాల్గొన్నారు.

## మర్రిగూడ సర్పంచిగా శిరీష ప్రమాణ స్వీకారం

మర్రిగూడ మండలం, డిసెంబర్ 22:ప్రభాతవా



మ్తర్రిగూడ గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన గెలుపుకు కారణమైన మర్రిగూడ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అందించిన శుభాకాంక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.

## శివన్నగూడ సర్పంచిగా యాదగిరి ప్రమాణ స్వీకారం

మర్రిగూడ మండలం, డిసెంబర్ 22:ప్రభాతవా



శ్తివన్నగూడ గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన రాపోలు యాదగిరి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాపోలు యాదగిరి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటూ, గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తన గెలుపుకు కారణమైన శివన్నగూడ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అందించిన శుభాకాంక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు.

# మునుగోడు వార్త

## వడ్ల సేకరణ ఓ యజ్ఞం ....

చండూరు రూరల్, 22డిసెంబర్, ప్రభాతవార్త:



ధాన్యం సేకరణ ఓ యజ్ఞం వంటిదని, శ్రద్ధ, చిత్తశుద్ధి, అంకితభావంతో రైతులకు సేవచేసే ఓ గొప్ప అవకాశమని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన ం ఎ ఖ న ం ద న్ తెలిపారు. సోమవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని సంబందిత అధికారులకు సూచించారు. అదేవిధంగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని అన్నారు.. సాధ్యమైనంత త్వరితగతిన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, ఐ.కెపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...






చండూరు, 22డిసెంబర్, ప్రభాతవార్త:

భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోగల గాంధీజీ విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి, సాధనచేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేళా నిర్వహించారు. విద్యార్థులు గణితశాస్త్ర పాటలతో చేసిన డ్యాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లను సన్మానించిన వెంకన్న





చండూరు, 22డిసెంబర్, ప్రభాతవార్త:



చండూరు గ్రామపంచాయతీలకు సోమవారం జరిగిన ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న బి.ఆర్.ఎస్‌పార్టీ నూతన సర్పంచ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన పడమటి తాళ్ల, కోటయ్యగూడెం సర్పంచ్‌గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన గాలెంక రాంబాబు, జోగు గూడెం సర్పంచ్‌గా ఆలేటి యాదయ్య, తాస్కానిగూడెంగ్రామ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన కొండ రజిత రవిలను, ఎన్నికైన వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరిగి రామన్న పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి

**కట్టంగూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది సర్పంచ్, పాలకవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన వారు రాజకీయా లకతీతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడి ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కట్టంగూర్, మండలం లోని బొల్లేపల్లి, చెరువు అన్నారం గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గత 50 ఏళ్లుగా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తాను కాపాడుతున్నానని, కమ్యూనిస్టులకు ఎదురొడ్డి అష్ట కష్టాలు పడి కేసులపాలై పార్టీని బ్రతికించాలని చెప్పారు. నాటి నర్రా నుండి మొదలుకొని నేటి ఎమ్మెల్యే వేముల వీరేశం వరకు ఎందరో గెలుపుకు దో హద పడ్డానని చెప్పారు. దీనిని విస్మరించి ప్రస్తుత ఎమ్మెల్యే పాత కాంగ్రెస్ వారిని పట్టించుకోకపో వడం ధర్మం కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తల కోసం అవసరమైతే రోడ్డుమీద నిలబడి అయినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్సే మనం మనమంటేనే కాంగ్రెస్ అన్నట్లుగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్, బొల్లేపల్లి, చెరువు అన్నారం సర్పంచులు ముక్కామల శ్యామల శేఖర్, వల్లపు వెంకటనారాయణ రెడ్డి, చిలుముల సైదులు, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య , మాజీ జెడ్పిటిసిలు సుంకర బోయిన నరసింహయాదవ్, తరాల బలరామ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, కాంగ్రెస్ నాయకులు, హైకోర్టు న్యాయవాది శేరి చత్రపతి, నాయకులు చెరుకు యాదగిరి, మేడి ఈశ్వరమ్మ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ సర్పంచ్ చేనగాని సతీష్, పెద్ది బాల నరసింహ, చేగోని జనార్ధన్, కోమటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






# కోలాహాలంగా నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం



**డిండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త,**

డిండి మండల వ్యాప్తంగా నూతనంగా కొలువుతీరినటువంటి గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్ లు మరియు వార్డు మెంబర్లు 39 గ్రామపంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు నియమింబడినటువంటి ప్రత్యేక అధికారులచే ప్రమాణస్వీకారం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి రామలింగేశ్వర్ చేత కొత్తగా ఎన్నికైన సర్పంచ్ నల్లగంతుల రవి, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామ సమస్యల పైన పలువురు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ నల్లగంతుల రవి, మాజీ సర్పంచ్ మరియు మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల సాయమ్మ కాశన్న ఎన్నికైనటు వంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సన్మానం నిర్వహించారు.

# కొలహాలంగా ప్రమాణస్వీకారం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22**

పాలకమండలి సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార ఉత్సవం సోమవారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన పల్లెల్లో శాసనసభ్యులు వేముల వీరేశం కొండపాక గూడెం,చిన్న నారాయణపురం,చెరువుగట్టు, ఎల్లారెడ్డి గూడెం, గోపులాయిపల్లి,మాధవ ఎడవెల్లి,నార్కెట్పల్లి పంచాయతీలలో ప్రమాణ స్వీకారంలో పాల్గొని పాలకమండలి సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జేరిపోతుల భరత్, ఏపీ లింగోటం సర్పంచ్ గా పనస సరోజ,అక్కెనపల్లి శిరబోయిన నవ్య, అమ్మనబోలు కొంపెల్లి సైదులు, ఔరవాణి జక్కలి పరమేష్,బ్రాహ్మణ వెల్లంల చిరుమర్తి ధర్మయ్య, బాజకుంట పల్లగొర్ల నాగరాజు, బెండల్పహాడ్ వంగాల పార్వతమ్మ,చిన్న నారాయణపురం మెరుగు అనిత,చెరువుగట్టు నేతగాని కృష్ణయ్య,చిన్న తుమ్మల గూడెం బాత్కమణెమ్మ, చిప్పలపల్లి బండ అంజిరెడ్డి, చౌడంపల్లి గంట్ల స్వాతి, గోపలాయిపల్లి మచ్చ జయసుధ,జువ్వి గుడెం చింత అనిల్ కుమార్, కొండపాక గూడెం దాసరి మల్లేష్,మాధవఏడవల్లి కందకట్ల రజిని,మాండ్ర దొండ రమేష్, నక్కలపల్లి చిన్నేటి సత్తయ్య,నెమ్మాని కర్నాటి వెంకన్న,పల్లెపహాడ్ సంగిశెట్టి రాణమ్మ,పోతినేనిపల్లి ప్రజ్ఞాపురం ఉమా,షా పల్లి ఏర్పుల మంజుల, షేర్బాయ్ గూడెం బత్తులు అనంతరెడ్డి, దాసరిగుడం వెంకట్ రెడ్డి, తిరుమల గిరి బోడ సత్యనారాయణ, తొండలవాయి చింత ప్రత్యూష,ఎల్లారెడ్డిగూడెం ఇల్లెందుల లింగస్వామి, ఎనుగుల దొరి రెగట్టే రజితలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉప సర్పంచ్,పాలకమండలి వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన సర్పంచులు, ఉప సర్పంచ్లు, పాలకమండలి వార్డు సభ్యులను పంచాయతీరాజ్ శాఖ తరఫున, అనంతరం గ్రామ ప్రజలు,నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ బిల్డర్ రఘురాం మూర్తి నార్కట్పల్లి సర్పంచ్ భారత్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



**కట్టంగూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

కొత్తగా ఎన్నికైన సర్పంచులు పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఐటిపాముల, ఈదులూరు గ్రామాలలో బిఆర్ఎస్ తరపున గెలుపొందిన సర్పంచులు బెల్లి సుధాకర్, ఇప్పలపల్లి అనితశ్రీను లను సోమవారం శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, గాజుల బుచ్చమ్మ, నకిరేకంటి నరసింహ, ఉప సర్పంచ్లు చింత నాగార్జున, గోపగోని లింగమ్మ వార్డు సభ్యులు ఉన్నారు.

# పందెనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**కట్టంగూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త,**



మండలంలోని పందెనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్గా గెలుపొందిన అనిల్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్, ఇతర వార్డు సభ్యుల ప్రమా ణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గ సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ` శాసనసభ్యులు వీరేశం సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని, ప్రజల సమస్యల పరిష్కారంలో జవాబు దారీగా పనిచేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. పందెనపల్లి సర్పంచ్ గా గ్రామంలో సీసీ రోడ్ల పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సాధిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పారదర్శకంగా పనిచేస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ గా గద్దపాటి వీరేందర్, వార్డు సభ్యులుగా గద్దపాటి నరసింహ, కావటి శైలజ, నిమ్మనగోటి పాపమ్మ, ఊట్కూరి పాపమ్మ, గద్దపాటి రాములు, గద్దపాటి గీత, గద్దపాటి పూలమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూప సూపర్ ఇంటెండెంట్ చింతమల్ల చలపతి, ు పాల్గొన్నారు.









# జిల్లా కలెక్టర్ ని కలిసిన శివనేనిగూడెం అఖిల పక్షం నేతలు

**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని 1వ వార్డు శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డు ను అక్కడి నుండి తొలగించి, వేరే చోట కు మార్చాలనే విషయంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీని అఖిల పక్ష నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ కంపెనీ ల వ్యర్థ పదార్థాలు, హోటల్ లో మిగిలిన పదార్థాలు, మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను సేకరించి అక్కడ తగల పెడుతున్నారనీ, దాని మూలంగా చుట్టూ ముట్టు ఉండే పంట పొలాలు నాశ్నన కావ్వడతో పాటు ఆ మంట ద్వారా వచ్చే పొగ వల్ల గ్రామంలో ఉన్న వృద్ధులు, చిన్న పిల్లలు, శ్వాస కోశ వ్యాది గ్రస్తులుగా అనారోగ్య నికి గురి అవుతున్నారనీ వినతి లో పేర్కొన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో అఖిల పక్ష నాయకులు డా రుద్రవరం లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సునీల్, ఎడ్ల మహాలింగం, కన్నీబోయిన మహాలింగం, కన్నబోయిన శ్రీధర్ యాదవ్, గుండాల నరేష్ గౌడ్, రుద్రవరం దశరథ, దాదే ఉపేందర్ రెడ్డి, రుద్రవరం మధు, రుద్రవరం, కన్నెబోయిన మురళి, కన్నెబోయిన హరికృష్ణ,రుద్రవరం శ్రీకాంత్, బట్టు నందు తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగించాలి

**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని 1వ వార్డు శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డు ను అక్కడి నుండి తొలగించి, వేరే చోట కు మార్చాలనీ అఖిల పక్ష నాయకులు స్థానిక ఇంచార్జీ తాసిల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు డా రుద్రవరం లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సునీల్, ఎడ్ల మహాలింగం, కన్నీబోయిన మహాలింగం, కన్నబోయిన శ్రీధర్ యాదవ్, గుండాల నరేష్ గౌడ్, రుద్రవరం దశరథ, దాదే ఉపేందర్ రెడ్డి, రుద్రవరం మధు, రుద్రవరం, కన్నెబోయిన మురళి, కన్నెబోయిన హరికృష్ణ,రుద్రవరం శ్రీకాంత్, బట్టు నందు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి :వీరేశం

**కట్టంగూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి వహించి న వం న్య ల న్నిం టి నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామ సర్పంచిగా సుంకరబోయిన సంధ్యా వెంకన్న, దుగినెవెల్లి ఏకగ్రీవ సర్పంచి మల్లెబోయిన యాదగిరిల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, కాంగ్రెస్ పాలనలోని దేశంలోని గ్రామాలన్నీ ప్రగతి బాటన పట్టాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయిస్తుందని చెప్పారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గ సభ్యులు సమన్వయం తో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ రెండు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, స్థానిక తహశీల్దార్ విజయలక్ష్మి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**డిసెంబర్ 22 ప్రభాతవార్త తిప్పర్తి**

తిప్పర్తి గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం రజిత సుధీర్ అన్నారు. గ్రామం ప్రజలు ఇచ్చిన మెజార్టీ బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బద్దం రజిత సుధీర్ తో పాటు 12 మంది వార్డు సభ్యులు ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమం సోమవారం మండల తహసిల్దార్ మండల అధికారులు గ్రామ పెద్దలు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా బద్దం సుధీర్ ఇంటి నుంచి భారీ ర్యాలీతో బాణసంచా పేలుస్తూ యువత కేరింతల కొడుతూ ఎంతో అట్టహాసంగా మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, తిప్పర్తి గ్రామం మాజీ



సర్పంచులు రొట్టెల రమేష్ జాకటి మోషె గుండా సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య బద్దం రమాదేవి కిన్నెర అంజి మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి సోహెల్ అన్సారీ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండా లక్ష్మయ్య. నలపరాజు శ్రీనివాస్ ఆదిమూలం ప్రశాంత్ మండల మైనార్టీ సెల్ నాయకుడు ఎండి బాబర్ ఎండి జానీ పాషా జాకెట్ భాస్కర్. కిన్నెర రఘు వరణ్. శివ యాదవ్. గోలి జగన్ రెడ్డి. గోంగ్ర పిచ్చయ్య. మహమ్మద్ రఫీ.

## ఘనంగా నల్లచెలముల గ్రామ సర్పంచ్ గా పాలగోని సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

**చందంపేట ప్రభాత వార్త డిసెంబర్ 22:**



గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని నల్లచెలముల గ్రామ సర్పంచ్ అన్నారు.సోమవారం నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలో పూజ చేసి మొదటిసారిగా ఏర్పడి గ్రామానికి సర్పంచ్ కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు నల్లచెలముల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు.అనంతరం గ్రామ ప్రజలు సర్పంచ్ పోలగోని సత్యనారాయణ గౌడ్ గారిని మరియు గ్రామ పాలక వర్గం సభ్యులకు శాలువాలతో పూల మాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి గ్రామ గ్రామ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్ లింగాల లక్ష్మణ్ గౌడ్ వార్డు మెంబర్లు చెరుకు అంజమ్మ నేలపట్ల నాగేష్ గౌడ్ వంగూరి భారతమ్మ బాలగోని నారమ్మ పోలగోని రమేష్ తదివర్లు ముఖ్య నాయకులు పెద్దలు మరియు ప్రజలు నాయకులు తదితరులున్నారు

## చదువు పట్ల ఆత్మవిశ్వాసం పెంచేలా అవగాహన కల్పించాలి

**.నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి డిసెంబర్ 22**

సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణి ముగిసిన తర్వాత అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు బాధ కలిగిస్తున్నాయని ,ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నిరంతరం మానసిక అవగాహన కల్పించాలని విద్యార్థులపై విద్యాభారం, వ్యక్తిగత సమస్యలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒత్తిడి పెరుగుతోందని పేర్కొంటూ, వాటిని అధిగమించే విధంగా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.అనుభవజ్ఞులైన కౌన్సెలర్లను అందుబాటులో ఉంచి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణం కల్పించాలని తెలిపారు.ప్రతి గురుకుల విద్యాలయంలో రెండు నెలలకు ఒకసారివిద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవగాహన కల్పించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా మానసిక ఆరోగ్యం



మెరుగుపడుతుందన్నారు.వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, వారికి చదువు పట్ల మక్కువ చూపేలా చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్లతో చైల్డ్ వెల్ఫేర్ మీటింగ్ పెట్టి పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ కల్పించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తాంగ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

**నల్గొండ రూరల్ డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

నల్గొండ మండలంలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఎంఈఓ అరుంధతి హాజరై గ్రామ సర్పంచ్ సల్వాది సైదులు, ఉప సర్పంచ్ సుంకరి సుమలత, వార్డు సభ్యులు 1వ వార్డు బొల్లెద్దు అశోక్, 2వ వార్డు సుంకరి సుమలత, 3వ వార్డు చింతపల్లి సతీష్ కుమార్, 4వ వార్డు పాలకూరి సరిత, 5వ వార్డు సుంకరి పావని, 6వ వార్డు బుడిగె స్వాతి, 7వ వార్డు పేరేపల్లి సైదులు, 8వ వార్డు పాలకూరి సీనయ్య ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నారగోని రాజేశ్వరి నూతన పాలకమండలి సభ్యులకు శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సల్వాది సైదులు మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారించే దిశగా అడుగులు వేస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు గౌరవిస్తూ వారు మాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరికొత్త నాందికి శ్రీకారం చుడుతామని, ప్రజలు కోరుకున్న మార్పు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి యాదయ్య, సుంకరి వెంకటేశ్వర్లు, పాలకూరి దశరథ, సుంకరి మోహన్ రావు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ మేళా

**నల్గొండ జిల్లానల్గొండ. ప్రభాతవార్త .**

ప్రతినిధి డిసెంబర్ 22రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన నల్గొండ జిల్లాలో నీళీళీతి! లైసెన్స్ !! రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) విభాగం అధికారులు తెలిపారు.జిల్లాలోని అన్ని రకాల ఆహార వ్యాపారులు తప్పనిసరిగా నీళీళీతి! లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందేలా అవగాహన కల్పించడంతో పాటు, ఒకే చోట సులభంగా సేవలు అందించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.ఈ మేళాలోకొత్త నీళీళీతి! రిజిస్ట్రేషన్లలైసెన్స్ నూతనీకరణ (ళి)లైసెన్స్ మార్పులు (అవసరమైన మార్గదర్శకాలు, సలహాలుఅందించనున్నట్లు వెల్లడించారు.హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం, చేపల విక్రయ కేంద్రాలు, పాల !! పాల ఉత్పత్తుల వ్యాపారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రేతలు, క్యాటరింగ్ యూనిట్లు తదితర అన్ని రకాల ఆహార వ్యాపారులు ఈ మేళాకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, నీళీళీతి! లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆహార వ్యాపారి ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో మేళాకు హాజరై తమ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఆమె సూచించారు.వ్యాపారులకు ముఖ్య గమనికగాకొంతమంది దళారులు, కన్సల్టెన్సీలు లేదా అనధికార సంస్థలు వ్యాపారుల వాస్తవ టర్నోవర్ను పరిగణనలోకి తీసుకోకుండా తప్పుగా నీళీళీతి! రిజిస్ట్రేషన్లు జారీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి అనధికార మార్గాల్లో పొందిన లైసెన్స్లు లేదా రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడతాయని, అవి చెల్లుబాటు కావని స్పష్టం చేశారు.

## కొంగ రామచంద్రమ్ మృతి బాధాకరం.

**.... కాయితి జితేందర్ రెడ్డి**



**చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాత వార్త:**

కొంగ రామచంద్రమ్ మృతి బాధాకరమని తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి అన్నారు.. తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్రమ్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జితేందర్ రెడ్డి సోమవారంఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని భార్య కొంగ నర్సమ్మకు పది వేల రూపాయలు ఆర్థికసహాయం అందచేశారుఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,చెట్టిపల్లి మల్లికార్జున్, సందే కిరణ్,పల్లెటి నర్సింహ,సందే బిక్షం,గునమోని శ్రీనివాస్, గోసంగి శివ,సందే వెంకటయ్య,సందే యాదయ్య,జోగు వంశీ,సందే లక్ష్మయ్య,సాయిలు,సాయి,వెంకట్,రొడ్డ శ్రీను,కటపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం

### వైకుంఠ ఏకాదశి మహోత్సవములు 2025 2026

**నల్గొండ టౌన్ డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నాట్య ఇన్స్టిట్యూట్ నాట్య గురువు శ్రీమతి సర్వసిద్ది కళ్యాణి శేఖర్ ఆధ్వర్యంతో నాట్య డాన్స్ ఇన్స్టిట్యూట్, నల్గొండ జిల్లాలో నాట్య శిక్షణ పొందిన చిన్నారులు భరతనాట్య నృత్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థినులు నెలిశారెడ్డి, మహిమాన్విత, సహస్ర, వర్షిక, అద్విత హన్విక, మన్విస్వి,ప్రగ్య చిన్నారులు ప్రదర్శించిన కళ్యాణ రామ, ఆత్మారామ నృత్యాలు అందరిని అలరించాయి. రాఘవర్షిణి, ఆరాధ్య, గుణశ్రీ, ఆరాధ్య అరుణ్, లక్ష్మి ప్రసన్న , మన్విత, సాహిత్య ప్రదర్శించిన శ్రీమన్నారాయణ, పలుకే బంగారమాయేనా అందరూ తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఉజ్వల ప్రజ్ఞ సోలో ప్రదర్శన సీత కళ్యాణ వైభోగమే నాట్యంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశారు.విద్యార్థినులు అందరూ కలిసి ప్రదర్శించిన గరుడ గమన, రామ చంద్రాయ జనక బృంద నృత్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. దేవాదాయ శాఖ అధికారులు వేద పండితులు పాల్గొని చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. భరతనాట్యంలో అద్భుతమైన విశేషమైన ప్రతిభతో చిన్నారులు అధికారుల మన్ననలు పొందడం విశేషం.



## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి మొత్తం 38 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు.వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు



29, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖకు 2, విద్య, వైద్య, సర్వే ల్యాండ్స్, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, కోఆపరేటివ్, మున్సిపాలిటీ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చినట్లు తెలిపారు.వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## కొలువు తీరిన నూతన సర్పంచులు



నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్22

ఇటీవల నూతన సర్పంచులు గా గెలిచిన నిడమనూరు మండలంలోని 29 గ్రామపంచాయతీ సర్పంచులు సోమవారం కొలువు తీరారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులతో అధికారులు ఆయా గ్రామాల నూతన సర్పంచులతో ఉప సర్పంచ్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. నారమ్మ గూడెం . బైరెడ్డి వల్లభ్ రెడ్డి, రేగులగడ్డ,గుణ నాయక్( కిషోర్) . వడ్డెర గూడెం గోగుల సుజాత నాగయ్య వల్లభాపురం బొమ్మన బోయిన సత్యనారాయణ, తుమ్మడం బుర్రి వెంకటేశ్వర్లు . ముకుందాపురం సలి కంటి పద్మ సత్యం,ఇండ్లకోటయ్య గూడెం పోకల కృష్ణయ్య, వేంపాడు బుర్రి స్వాతి, పరమేష్, శాఖాపురం చేకూరి సూర్యనారాయణ, నిడమనూరు శేషరాజు సంధ్య, బంకాపురం ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, ఊటుకూరు వసుమతి, మారుపాక సంతోష్ కుమార్, వెనిగండ్ల ఒట్టే లింగమ్మ, వెంకటాపురం సింగం రామలింగయ్య, పార్వతీపురం అంకతి రజిత, రాజన్న గూడెం పాక లింగయ్య, గుంటుపల్లి సుజాత కృష్ణ, సోమవారిగూడెం చరక శ్రీను సంధ్య, నందికొండ వారి గూడెం శంకరయ్య గౌడ్, మర్లగడ్డ క్యాంప్ ముత్యాల రాంబాబు, సురే పల్లి కొండేటి సుగుణ, ఎర్రబెల్లి మధు, ముప్పారం రోజా.తదితరులున్నారు.

## క్రిష్ణవేణిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

రామన్నపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల గణిత ప్రయోగాలను రూపొందించి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. తమ మేధస్సు కు తగ్గట్టుగా పలు గణిత పరిశోధనల నమూనాలు రూపకల్పన చేసి పాఠశాలలో ప్రదర్శనలు చేసి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, గణిత ఉపాధ్యాయులు కె. లావణ్య,



విజయలక్ష్మి, మాధవి, శైలజ, రషీద్ , అలీం ,మల్లేష్, పూనం దాస్, ఉమారాణి, వినోద, కరుణ ,శ్రావణి, శ్వేత, మమత, సంధ్య , ఫారియా , టి. లావణ్య, ఎస్. ఉమారాణి, అనూష, కవిత తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల వరకే పార్టీలు

**అభివృద్ధిలో పార్టీల తారతమ్యం లేకుండా దృష్టిపెడతాం**

**ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

ఎన్నికల వరకే రాజకీయ పార్టీల పరిమితి ఉంటుందని, ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో పార్టీలు, వర్గాలు అనే తేడా లేకుండా సమానంగా నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి సాధిస్తామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి ఆశీస్సులు, జిల్లా మంత్రుల సంపూర్ణ సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టే దిశగా కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయని వివరించారు. గ్రామపంచాయతీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామాల రూపురేఖలను మార్చివేసే విధంగా పారిశుద్ధ్యం, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, శ్మశాన వాటికలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా కేంద్రాలు, స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తామని చెప్పారు.

**నేడు ముగ్గురు మంత్రులతో గెలుపొందిన సారథులకు సన్మానం.**

..ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన 193 మంది సర్పంచులకు నేడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు ముగ్గురు రాష్ట్ర మంత్రులచే సన్మానం చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సన్మాన కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభాతవార్తతో పేర్కొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం డిసెంబర్ 22 ప్రభాతవార్త

:మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు రోటరీ క్లబ్ బోనగిరి వారు ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బొమ్మలరామారం గ్రామ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య కోరారు సోమవారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ భువనగిరి వారి ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు 400 మందికి ఉచితంగా పరీక్షలు చేయించి నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు పలుగుల నాగేశ్వరరావు వార్డ్ సభ్యులు ప్రోగ్రామ్ ఇన్చార్జ్ మాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులు కార్యదర్శి తవిటి వెంకటనారాయణ జిల్లా జాయింట్ సెక్రెటరీ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్ మాటూరు బాలేశ్వర్ బండారు శ్రీనివాసరావు కరిపే నర్సింగరావు పూలుచివట్ల సత్యనారాయణరెడ్డి తో పాటు గ్రామ పెద్దలు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## రాయరావుపేట్ సర్పంచ్‌గా బొర్ర రమేష్ బాధ్యతల స్వీకరణ

బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



:రాయరావుపేట్ గ్రామ సర్పంచ్‌గా బొర్ర రమేష్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ యర్కల శివ గౌడ్ కూడా బాధ్యతలు చేపట్టారు.అలాగే వార్డు సభ్యులుగా పండాల వేదన శ్రీహరి, బొర్ర సత్యలక్ష్మి వెంకటేష్, తిప్రబోయిన జంగమ్మ-జంగయ్య, చినాల రాజు, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనందలు బాధ్యతలు స్వీకరించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలనకు కృషి చేస్తామని నూతన సర్పంచ్ బొర్ర రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ

**జిల్లా పశు వైద్యాధికారి జానయ్య**

భువనగిరి రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

:జిల్లా పరిధిలోని 17 మండలాల్లో ఉన్న సుమారు 6 లక్షల 5 వేల గొర్రెలు మేకలకు జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి జానయ్య తెలిపారు నేటి నుండిఈనెల 31 వరకు ఉచిత నటలు నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాల సిబ్బంది 47 బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో చేపడతామని తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు..జీవాలు అంటువ్యాధుల బారిన పడకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎర్రబోతు స్వర్ణలత

కృష్ణుండలంలోని నెమురగోముల గ్రామ సర్పంచిగా ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్ గా పాలకూర సాయి కుమార్ గౌడ్, వార్డు సభ్యులు కురిమిళ్ల కృష్ణారెడ్డి, పొగాకు కృష్ణ, కొలిచెల్మె అండాలు, కడారి దయానంద్, వంగూరి మమతా



మహేందర్ బాధ్యతలు స్వీకరించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి, సంకూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్దే ప్రథమ లక్ష్యం

భువనగిరి రూరల్ డిసెంబరు 22 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో భువనగిరి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. భువనగిరి మండలం స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సి.హెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ గా ర్యాకల సంతోష శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడారు. గ్రామ అభివృద్ది లక్ష్యంగా, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రారంభమైన గ్రామ సచివాలయాల పాలన

.అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు.... గ్రామాల అభివృద్దే లక్ష ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త










మిర్యాలగూడ నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముస్తాబైన గ్రామ సచివాలయాల్లో స్పెషల్ అధికారులు నూతన సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిధిగా హాజరు కాగా మిర్యాలగూడ మండలం లోని తుంగపాడు గ్రామ సర్పంచ్ గా బెడుదూరి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల చేత ప్రత్యేక అధికారి మంగళ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ అందరి సమన్వయముతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ రెడ్డి, నాయకులు కంచు గట్ల లింగయ్య యాదవ్, సూదిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిపల్లి గ్రామ సర్పంచ్ గా జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి చేత స్పెషల్ ఆఫీసర్ బాలు నాయక్ ప్రమాణ స్వీకారం చేయించగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, చెరుకూరి కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్ పాల్గొన్నారు. అదేవిదంగా కాల్వపల్లి సర్పంచ్ గా జక్కుల రమణమ్మ యల్లయ్య యాదవ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం చేత మిర్యాలగూడ ఎంపిడివో శేషగిరి శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ గా వాసం శెట్టి మంగమ్మ గోవిందు చేత ఎం పీ ఓ మాతంగి రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబీ ), కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జేత్యా తండా గ్రామ సర్పంచ్ గా పాశం హైమ నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ ల చేత స్పెషల్ అధికారి నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిదంగా రాయిని పాలెం సర్పంచ్ గా చిలకల మురళి యాదవ్ చేత ప్రత్యేక అధికారి శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేయించగా నూతన పాలకవర్గం కొలువు తీరింది. కార్యక్రమంలో కార్యదర్శి రమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. దుబ్బతండ సర్పంచ్ గా మాలోతు ఇందిర గిరిబాబు ఉప సర్పంచ్ మాలోతు రాజు ల చేత ప్రత్యేక అధికారి కోటి యాదవ్, సెక్రటరీ పందిరి సుచరిత తదితరులు పాల్గొన్నారు. అవంతిపురం సర్పంచ్ గా వల్దాసు సుజాత సురేష్, ఉప సర్పంచ్ గా ఉప్పుతాళ్ల మహేష్ ల చేత స్పెషల్ ఆఫీసర్ ధర్మా నాయక్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క శైలజ నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాధలాపురం గ్రామ సర్పంచ్ గా అవిరెండ్ల వజ్రమ్మ ప్రమాణ స్వీకారం చేయగా కార్యదర్శి దీరావత్ ఝాన్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముల్కలకాల్వ సర్పంచ్ గా కొండ శ్వేత జోష్ గౌడ్, ఉప సర్పంచ్ గా జానీ పాషా బాధ్యతలు స్వీకరించగా మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి లింగం పల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఆలగడప సర్పంచ్ గా ఇంద్రపల్లి కుమారి చేత ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో గ్రామసెక్రటరీ బంటు మహేష్ తదితరులు పాల్గొన్నారు. కుంటకింద తండా సర్పంచ్ గా రూపావత్ రాజు చేత స్పెషల్ ఆఫీసర్ సైదులు ప్రమాణస్వీకారం చేయించగా గ్రామ కార్యదర్శి నూకల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. గోగువారిగూడెం గ్రామ సర్పంచ్ గా కొండా అరుణ సోమయ్య బాధ్యతలు స్వీకరించగా స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ ప్రమాణం చేయించగా కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జగదీశ్ నాయకులు సంక్రాంతి లక్ష ్మణ్ రావు, ఊట్ల మల్లయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు. భగ్య గోప సముద్రం తండా సర్పంచ్ గా ముడావత్ సరస్వతి రవి నాయక్ ప్రమాణం చేశారు. అన్నారం సర్పంచ్ గా సారెడ్డి అరుణ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగ కార్యదర్శి పజ్జురి శ్రీకాంత్ పాల్గొన్నారు. జప్తివీరప్ప గూడెం సర్పంచ్ గా అండుగుల వెంకటయ్య ఉప సర్పంచ్ గా పేలపోలు శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ పోలిశెట్టి బిక్షపతి ప్రమాణ స్వీకారం చేయించగా కార్యదర్శి సింగం వెంకటరమణ పాల్గొన్నారు. దొండవారి గూడెం సర్పంచ్ గా ఏలకాని రమణ చేత స్పెషల్ ఆఫీసర్ జగన్ నాయక్ ప్రమాణం చేయించ గా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.




# పదవి అలంకరించిన యువ సర్పంచులు

వేములపల్లి, డిసెంబర్ 22ప్రభాతవా



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవులను అలంకరించారు. 12 గ్రామపంచాయతీలో, 116 వార్డులలో అధిక సంఖ్యలో నాయకులు పదవులు స్వీకరించారు. వేములపల్లి, తిమ్మారెడ్డి గూడెం, కామేపల్లి ,సల్కనూర్ ,ఆమనగల్ ,లక్షీ ్మదేవి గూడెం గ్రామాలకు యువ సర్పంచులు పదవులు అలంకరించారు. మండలంలోని మేజర్ గ్రామలైన శెట్టిపాలెంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపంగ సైదులు, వేములపల్లి సర్పంచిగా పుట్టల సందీప్, రావులపెంట సర్పంచ్ గా సందరబోయిన చంద్రయ్య ప్రమాణ స్వీకారం చేయగా ,కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన అన్నపురెడ్డిగూడెం సర్పంచ్గా చల్లా శ్రీదేవి శ్రీనివాస్ ,బుగ్గ బాయ్ గూడెం సర్పంచ్గా బుర్రి లక్షీ ్మ వెంకట్ రెడ్డి, తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్గా దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మొల్కపట్నం సర్పంచిగా జేరిపోతుల మోనిక సురేందర్, సల్కనూర్ సర్పంచ్ గా నారబోయిన సతీష్, మంగాపురం సర్పంచ్ గా చక్కని ఉపేంద్రమ్మ సత్యం, కామేపల్లి సర్పంచ్ గా కల్మచెరువు మమత సురేష్ ,లక్షీ ్మదేవి గూడెం సర్పంచ్గా ఎలికట్టే భరత్, ఆమనగల్ సర్పంచ్ గా పిల్లల సందీప్ ఘనంగా ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని నమ్మకం ఉంచి గెలిపించినందుకు గ్రామాభివృద్ధికి నిరంతరం పాటు పడతానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవకు అంకితం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అలరించిన నీతు నృత్య ప్రదర్శన

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బిర్లా సైన్స్ అకాడమి భాస్కర ఆడిటోరియం లో ఆదివారం జరిగిన ధనుర్మాస సంగీత నృత్య మహోత్సవంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన భూక్య నీతు నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమి తరఫున ఉత్తమ నాట్య ప్రదర్శన చేసిన నీతు విలక్షణ సినీ నటుడు డాక్టర్ బాలిరెడ్డి పృద్విరాజ్ చేతుల మీదుగా ధనుర్ము ఖి అవార్డుతో పాటు మేమెంటోను అందుకున్నట్లు భరతనాట్య శిక్షకులు కూరెళ్ల వేణుగోపాల శర్మ సోమవారం తెలిపారు. నీతు చేసిన ఉత్తమ నాట్యప్రదర్శన కి అవార్డు దక్కడం పట్ల అకాడమీ వ్యవస్థాపకులు విజయ మాధవిలతో పాటు తల్లిదండ్రులు భూక్య రాంబాబు, అరుణలు హర్షం వ్యక్తం చేశారు.

# మండలంలో కొలువుదీరిన గ్రామ పంచాయతీల పాలకవర్గాలు

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 22 (ప్రభాత వార్త)

:జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు సోమవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారులు దాదాపు సమానంగా విజయం సాధించడంతో పాలకవర్గాల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కోలాటాలు, డీజే పాటలతో ఊరేగింపులు నిర్వహించగా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్వపల్లి ఎస్ఐ ఈటా సైదులు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించారు.



# బడుగుల ఆశా కిరణం కాకా

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బడుగుల బలహీన వర్గాల ఆశా కిరణం దివంగత కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) అని మాల మానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. సోమవారం మాజీ మంత్రి వెంకట స్వామి 11 వర్ధంతి, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు 20 వర్ధంతి పురస్కరించుకొని ఇద్దరు నేతలకు సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శౌరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముల్లగిరి కాంతయ్య, ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పెరుమళ్ళ ధనమ్మ, చింతమల్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో సర్పంచుల పట్టాభిషేకం

**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆనందోత్సవాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు, మండలంలో 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులు ,168 వార్డులకుఎన్నికైన వార్డు మెంబర్ల చే ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, తహసిల్దార్ సురభి సైదులు, ఎంపీఓ నాగరాజు, వ్యవసాయ అధికారి జావేద్ లతో పాటు గ్రామ కార్యదర్శులు నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు, దిర్శించర్ల సర్పంచ్ గా ఎన్నికైన బుర్రి శీను, కల్లూరు సర్పంచ్ గా చలసాని మంజుల శ్రీనివాసరావు, పెంచికల్ దిన్న సర్పంచిగా నర్సింగ్ చిన్న స్వాములు, చిల్లేపల్లి సర్పంచ్ గా కోడిది అపర్ణ, బక్కయ్య గూడెం సర్పంచ్ గా శానం సుభద్ర, మోడల్ నిన్న సర్పంచిగా వంగాల సుజిత,





దాచారం సర్పంచిగా చింతకుంట్ల వీరారెడ్డి, జానల్దిన్న సర్పంచిగా గజ్జి సరిత, కందుల వారు కూడా సర్పంచిగా ఊటుకూరి మాధవరెడ్డి, లాల్ లక్ష్మీపురం సర్పంచ్ గా పర్వతం చిన్న వెంకన్న, మేడారం సర్పంచ్ గా పారపల్లి సత్యనారాయణ, ముకుందాపురం సర్పంచ్ గా పల్లె ఎల్లమ్మ, రోల్లవారిగూడెం సర్పంచ్ గా భానోత్ విజయ, సోమవారం సర్పంచ్ గా షేక్ రహీముద్దీన్, వైకుంటపురం సర్పంచ్ గా బెజ్జం భవాని, ఎల్లారం సర్పంచ్ గా దుండిగల వనజ, ఫతేపురం సర్పంచ్ గా ఎదుల్ల సుజిత, పులగంబండ సర్పంచ్ గా భానోత్ మంగ, పురుగుల తండా సర్పంచ్ గా భానోత్ నాగు నాయకుల తో పాటు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాలలో ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి హామీలో హామీ నీ తొలగిస్తే నిర్వీర్యమే..

**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకంలో హామీ నీ తొలగిస్తే పథకం నిర్వీర్యమేనని తెలంగాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆరోపించారుమహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడంపై నేరేడుచర్ల లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా మాట్లాడుతూ2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిదని విమర్శించారు, ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేనిమొండెంగాతయారవుతుందన్నారు. గ్రామీణ



కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్య లెక్కలు చెబుతున్నాయని. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకంకౌజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొదిల వెంకట్ ప్రజా సంఘాల నాయకులు బత్తిని శ్రీనివాస గౌడ్ బండి శ్రీనివాస్ హాతిరాం నాయక్ అంబటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలను శ్రద్ధగా అభివృద్ధి చేయాలి

**మేళ్ళచెరువుడిసెంబర్22 ప్రభాతవా ర్త**

మండల కేంద్రమైన మేళ్ళచెరువు గ్రామపంచాయితీ కార్యాలయములో సోమవారం సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ పసుపులేటి నాగమణినాగేశ్వరరావు మరియు వార్డు సభ్యులచేత మండల స్పెషల్ ఆఫీసర్ పాల్వాయి ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ సూకల రాజేంధర్రెడ్డి ప్రమాణస్వీకారము చేయించారు. ఈ సంధర్భముగా స్పెషల్ఆఫీసర్, తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాలను శ్రద్ధగా అభివృద్ధి చేయాలని ప్రజలకు అన్నివిధాల సౌకర్యములు కల్పించాలని పురవీధుల పరిశుభ్రత, వీధిలైట్లు, త్రాగునీరు విద్య, వైద్యము, మొక్కల పెంపకము, ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామాలలో సర్పంచ్లు మంచిపేరు తెచ్చుకోవాలని కోరారు. వెంకట్రామాపురంలో సర్పంచ్ బేతా రామిరెడ్డి, ఉపసర్పంచ్ షేక్ కరీంసాహెబ్ మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ చింతలచెరువు గోపి ప్రమాణస్వీకారము చేయించారు. యర్రగట్టుతండాలో సర్పంచ్ సోమిరెడ్డి వీరారెడ్డి, ఉపసర్పంచ్ బాణోతు సైది మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ అబుల్ సుభానీ ప్రమాణస్వీకారము చేయించారు. వేపల మాధవరంలో సర్పంచ్ కుక్కల కనకయ్య, ఉపసర్పంచ్ మల్రెడ్డి క్రిష్ణారెడ్డి మరియు వార్డుసభ్యుల చేత స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకారము చేయించారు. వెల్లటూరులో సర్పంచ్ కాటిబోయిన భవానీసత్యనారాయణ, ఉప సర్పంచ్ అబ్బిరెడ్డి వెంకటరెడ్డి మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ లూనావత్ శ్రీధర్ నాయక్ ప్రమాణస్వీకారము చేయించారు. హేమ్లాతండాలో సర్పంచ్ భూక్యా అరుణా రమేష్, ఉపసర్పంచ్ ధారావత్ సుజాత మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ సూకల రాజేంధర్ రెడ్డి ప్రమాణ స్వీకారము చేయించారు. జగ్గుతండాలో సర్పంచ్ బాణోతు మంజులా సుధాకర్, ఉపసర్పంచ్ సాతులూరి భవానీవెంకట్రావు మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ఆఫీసర్ జీవన్కుమార్ ప్రమాణస్వీకారము చేయించారు. కప్పలకుంటతండలో సర్పంచ్ భూక్యా శ్రీనివాసనాయక్, ఉపసర్పంచ్ బాణోతు ఉదయలక్ష్మి మరియు వార్డు సభ్యులచేత స్పెషల్ఆఫీసర్ వినోద్కుమార్ ప్రమాణస్వీకారము చేయించారు. దుబ్బతండాలో సర్పంచ్ బాణోతు వైద్యా, ఉపసర్పంచ్ గుగులోతు సక్రు మరియు వార్డు సభ్యులచేత స్పెషల్ఆఫీసర్ గోపిశెట్టి చంద్రకళ ప్రమాణస్వీకారము చేయించారు. కందిబండలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, ఉపసర్పంచ్ రాగుల లింగయ్య మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ చలికంటి నరేష్ ప్రమాణ స్వీకారము చేయించారు. నల్లబండగూడెంలో సర్పంచ్ తొడేటి గోపిక్రిష్ణ, ఉపసర్పంచ్ తొడిటి లింగయ్య మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ డా. సీతామహాలక్ష్మి ప్రమాణ స్వీకారము చేయించారు. మంగళికుంటతండాలో సర్పంచ్ భూక్యా నాగమణి పెద్దరవి, ఉపసర్పంచ్ భూక్యా రమేశ్ మరియు వార్డు సభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ జి. అనిల్కుమార్ ప్రమాణస్వీకారము చేయించారు. రేపూరులో సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య, ఉపసర్పంచ్ ఒరుగంటి దుర్గాభవానీ మరియు వార్డు సభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ఆలీ ప్రమాణస్వీకారము చేయించారు. రామాపురంలో సర్పంచ్ కొత్తపల్లి నాగులుమీరా, ఉపసర్పంచ్ రంగిశెట్టి వీరభద్రరావు మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ భూక్యా రాములు నాయక్ ప్రమాణస్వీకారము చేయించారు. యతిరాజాపురంతండలో సర్పంచ్ భూక్యా స్వామి, ఉపసర్పంచ్ ధారావత్ బాలా మరియు వార్డు సభ్యులచేత స్పెషల్ఆఫీసర్ షేక్ ఫాతీ మాబేగం ప్రమాణ స్వీకారము చేయించారు. రామాంజనేయతండాలో సర్పంచ్ లకావత్ సైదమ్మ రాములు, ఉపసర్పంచ్ కొర్ర లక్ష్మి మరియు వార్డుసభ్యులచేత స్పెషల్ ఆఫీసర్ కన్నెకంటి శైలజ ప్రమాణ స్వీకారము చేయించారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శులు మహ్మద్ అబుల్ఫరీద్, ఆకాశపు పవన్ కుమార్, షేక్ మోసిన్, పందిళ్ళపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేంధర్, కనిశెట్టి నాగేంద్రబాబు, షేక రశీద్, బండి రామక్రిష్ణ, బాణోతు సునీత, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్కుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖరరెడ్డి నాయకులు భారీసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




## బిజెపి వార్డు మెంబర్లకు సన్మానం



**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిజెపి బలపరిచిన ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు, ఫత్తేపురం గ్రామ ఎనిమిదవ వార్డు మెంబర్ , ఉపసర్పంచ్ అరే సైదులు , నాలుగవ వార్డ్ మెంబర్ చింతకుంట్ల రాజేష్ రెడ్డి , ఐదవ వార్డ్ మెంబర్ రాచూరి శ్రీలత , ఆరో వార్డు మెంబర్ కలకోట్ల అనురాధ పెంచికల్ దిన్నె గ్రామ బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి సర్పంచ్ చిన్నసోముల నర్సింగ్ , బిజెపి తొమ్మిదవ వార్డు మెంబర్ సోమనబోయిన మురళి యాదవ్ దాసారం గ్రామ బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి సర్పంచ్ చింతకుంట్ల వీరారెడ్డి బిజెపి ఏడవ వార్డు మెంబర్ కొండేటి సుధాకర్ రెడ్డి జానలదిన్నె నాల్గవ వార్డు బిజెపి అభ్యర్థి చాడ చిన్న వెంకటరెడ్డి లకు మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు , ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిలకరాజు కరుణాకర్, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, నంద్యాల పెద్ద వెంకటరెడ్డి, కొనుగంటి శ్రీనివాస్ రెడ్డి, జగన్ , చాడ సావిత్రమ్మ , దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు పాల్గొన్నారు

## వైభవంగా తోమాలసేవాఉత్సవం

**మేళ్ళచెరువు డిసెంబర్22ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ 7వ రోజు కార్యక్రమాలలో భాగంగా తోమాలసేవా ఉత్సవ కార్యక్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరనభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 7వ పామురగానం, పఠనం, కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి.

**. హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22 ,ప్రభాతవార్త**



మండల పరిధిలోని కరక్కాయిగూడెం గ్రామ సర్పంచిగా మచ్చా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గా చింతకుంట్ల సైదయ్య, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా కరక్కాయల గూడెం పంచాయతీ ని ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే గ్రామంలో శంకుస్థాపన లతో అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టారు . గ్రామానికి చెందిన అంకతి జయరామయ్య కుటుంబం ఆర్థిక సహకారంతో గ్రామంలోని హై స్కూల్ గేటు, గేటు దిమ్మెలను ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు , అంకతి జయరామయ్య, అంకతి అప్పయ్య ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు , మాజీ ఎంపీపీ గొట్టిముక్కల నిర్మల ,కస్తాల రామయ్య , మాజీ సర్పంచ్ దొంగరి అరుణ సత్యనారాయణ ,అంకతి ప్రభాకర్ , అంకతి లక్ష్మీనారాయణ, చింతకుంట్ల పద్మ , కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కలిసి మెలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి.

**తుర్కపల్లి ,డిసెంబర్ 22 ప్రభాతవార్త**

గెలిచిన సర్పంచులు వార్డు సభ్యులతో కలిసి మెలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, వాసాలమర్రి, తుర్కపల్లి గ్రామాల్లో నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా సర్పంచులు లేక గ్రామాల్లో అనేక పనులు పెండింగ్లో ఉన్నాయని, ఈ ప్రభుత్వంలో పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో, రేషన్ కార్డుల విషయంలో పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అందజేస్తామని అన్నారు. ఎన్నికలు వచ్చేంత వరకే పార్టీలని తర్వాత అందరూ



ఒకటేనని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు పోవాలని, ఎల్లవేళలా తను అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా సర్పంచులు కృషిచేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచుల పైనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి ,గంధ మల్ల నూతన సర్పంచ్ బొత్త రాములు,



తుర్కపల్లి నూతన సర్పంచ్ సోమొల్ల వెంకటేశం, వాసాలమర్రి గ్రామ నూతన సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధికారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలలో నూతన సర్పంచులుగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు




## పిఏసిఎస్ ఇన్చార్జ్ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



**తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఇన్చార్జిగా డిసిసిబి అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పి ఎస్ సి ఎస్ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేయడం వల్ల ఇన్చార్జి బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు నారా రమేష్,, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, సిబ్బంది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

## సిపిఐ పార్టీలో చేరిక

**రాజాపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



రాజపేట మండలంలో చల్లూరు గ్రామంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో పదిమంది సోమవారం చేరారు. సందర్భంగా చిగుళ్ల లింగం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాల నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. చల్లూరు గ్రామంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. భూ సమస్యలపై ప్రజా పోరాటాల నిర్వహిస్తున్నామని అన్నారు. సిపిఐ పార్టీలో చేరిన వారు గుంటి యాదగిరి, షేక్ బీకాం సాహెబ్, ఉచ్చంతల రామకృష్ణ తదితరులు చేరారు, ఈ కార్యక్రమంలో మూల పోచయ్య , న్యాయవాది పెంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సాంప్రదాయ పద్ధతిలో సర్పంచ్ ప్రమాణస్వీకారం



**రాజాపేట, డిసెంబర్ 22, ప్రభాతవా**

రాజపేట మండలం పుట్టగూడెం తండాలో స్పెషల్ ఆఫీసర్ నర్సింలు పంచాయతీ కార్యదర్శి రాజేష్ ల ఆధ్వర్యంలో సోమవారం నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకరం చేసారు. సర్పంచ్ గా మూడవత్ రాంజీ నాయక్, ఉప సర్పంచ్ గా మాలోత్ బద్రి దేవుల నాయక్, వార్డు సభ్యులుగా మాలోత్ కుమార్ నాయక్, బుక్యా మోనిక, మలోత్ విజయ విటల్, భంగినాయక్ భూక్యా శివలక్ష్మీ అరుణ్ నాయక్ లు తమ బంజారా ఆచార్యులు బామన్ శివరామ్ జాదవ్ గోర్ శిక్వాడి పూజాపాట్ తో ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా ఇక్కడా నిర్వహించడం విశేషము ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ తండాను ప్రత్యేక ఆదర్శ గ్రామంగా చేస్తానని గ్రామస్తులందరూ సహచర మిత్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.



## రాజపేట సర్పంచ్ మధు ప్రమాణ స్వీకారం.



**రాజాపేట డిసెంబర్ 22 ప్రభాతవా**

రాజపేట మండలంలోని 23 గ్రామపంచాయతీలలో సోమవారం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించారు సర్పంచి ఉపసర్పంచి వార్డు సభ్యులు ప్రత్యేక అధికారులచే ప్రమాణ స్వీకారం చేశారు చల్లూరు కల్వపల్లి గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. బసంతాపురం బాదిని వెంకటరమణ, బేగంపేట గొల్లపల్లి పద్మజ, బొందుగుల ఇంద్రకార్ అనిత,బూరుగుపల్లి అల్లం ఎన్నారెడ్డి, చల్లూరు బాదిని వెంకటరమణ,దూది వెంకటాపూర్ భరత్ కుమార్, జాల షేరీ వెంకటేశ్వర్ రెడ్డి,కాల్వపల్లి ఆవుల కిషన్, కొండేటి చెరువు నరసింహ, కుర్రారం పరుచూరి సాయి చైతన్య, లక్ష్మక్క పల్లి కటకం భాస్కర్, మల్లగూడెం ఎండి ఖలీల్ అహ్మద్,నర్సాపూర్ ఆవుల కిషన్, నమిల మెరిగ భరత్ కుమార్, న్యూజాల శేరి వెంకటేశ్వర్ రెడ్డి, పాముకుంట ఎండి ఖలీల్, పారుపల్లి ఇంద్రకర అనీత, పుట్టగూడెం నరసింహ, రఘునాథపూర్ కే . నాగవేణి, రాజపేట్ ఆవుల కిషన్, రేణిగుంట గొల్లపల్లి పద్మజ, సింగారం శేరి వెంకటేశ్వర్ రెడ్డి, సోమారం కటకం భాస్కర్లు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల వద్ద కోలాహలం నెలకొంది. అనంతరం పలువురు పాలకవర్గ సభ్యులకు శాలువా పూలమాలలతో సత్కరించారు.

## బంధువులలో పోలీసుల బందోబస్తు మధ్య సర్పంచి ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం.... ప్రమాణస్వీకారం చేయకుండా నిరసన తెలిపిన 9 మంది వార్డు సభ్యులు...

### ఉప సర్పంచ్ ఎన్నిక అక్రమం అంటూ ఆందోళన..

**... రాజాపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

రాజాపేట మండలం పొందుగుల గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సమయంలో రసాభాస నెలకొంది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం పోలీసుల బందోబస్తు మధ్య సాగింది. పాలకవర్గ ప్రమాణ స్వీకారం ప్రత్యేక అధికారి ఇంద్రకర్ అనిత నిర్వహిస్తున్న సమయంలో 9 మంది వార్డు సభ్యులు పలువురు గ్రామస్తులు ఆందోళన చేశారు. ఉప సర్పంచ్ అభీద్ ఎన్నిక అక్రమం అంటూ వాదించారు. పోలీసుల ప్రమేయంతో స్టేషన్ ఇన్చార్జి ఏఎస్ఐ ప్రకాష్ బందోబస్తు మధ్య సర్పంచి పయ్యావుల ఎల్లయ్య ఉపసర్పంచి అబీద్ మరో ఇద్దరు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మిగిలిన 9 మంది ప్రమాణ స్వీకారం చేయబోమంటూ గ్రామపంచాయతీ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. ఉప సర్పంచ్ గా అబిద్ ఎన్నిక ప్రజాస్వామ్యమని ఆరోపించారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన జరుగుతున్న సమయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కొందరు బాధ్యతలను స్వీకరించారు.

## స్నేహితునికి ఆర్థిక సాయం

**రాజాపేట,డిసెంబర్ 22 ప్రభాతవా**

విద్యుత్ ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి తోటి స్నేహితులు సోమవారం ఆర్థిక సాయం చేశారు. మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ఉచ్చంతల కరుణాకర్ ప్రమాదవశాత్తు బోరు మోటర్ పనిలో విద్యుత్ షాక్ కి గురయ్యాడు. ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన అతనికి పదవ తరగతి బ్యాచ్ తరుపున 22000 రూపాయలు అర్థిక అందజేశారు. స్నేహితుల ఉదారత పట్ల గ్రామస్తుల అభినందించారు.

## శబరి కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**రాజాపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో సన్నిధానం ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప మాల ధారణ స్వాములు సోమవారం ఇరుముడి కట్టుకొని శబరి కి బయలుదేరారు. సంగం మల్లేశం గురుస్వామి, నంగునూరు రాజు, సంధిల భాస్కర్ గౌడ్, బెజుగం శ్రీనివాసులు, రాగీర్ కుమార్, ఈశ్వర్ , తదితరులు మొదటగా శివాలయంలో సాంప్రదాయంగా ఇరుముడి కట్టుకున్నారు. గురుస్వామి పెండెం శ్రీనివాసులు మంత్రోచ్చారణలు చేస్తూ ఇరుముడి ప్రదానం చేశారు. శివాలయం తో పాటు గ్రామంలోని పలు ఆలయాల్లో పూజలు చేసి నారికేల సమర్పణ చేసి ప్రదర్శనగా ప్రధాన వీధులలో స్వామివారి నామస్మరణతో గ్రామ పొలిమేర వరకు పాదయాత్రగా వెళ్లారు. అనంతరం ప్రత్యేక వాహనంలో శబరిక్ బయలుదేరారు. 41 రోజుల కఠిన దీక్షతో శ్రీ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం మాలవిరమణ స్వామివారి దర్శనం కోసం శవరికి బయలుదేరుతున్నట్టు చెప్పారు ప్రజల ఆరోగ్యం సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం మండల దీక్షలు చేపట్టినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బంధువులు పాల్గొన్నారు

## పల్లె దవాఖానకు ఫర్నీచర్ అందజేత

**రాజాపేట, డిసెంబర్ 22, ప్రభాతవా**

ర్తాజాపేట మండలం బొందుగుల పల్లె దవాఖానకు జూలకుంట్ల రాంగోపాల్ రెడ్డి సోమవారం ఫర్నిచర్ అందజేశారు. గ్రామపంచాయతీకి జూలకుంట్ల రాజమ్మ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ బాక్స్ అందజేశారు.

# లోక్ ఆదాలత్ నందు 3884 కేసులు పరిష్కారం



**సూర్యాపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:**
ఆదివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ నందు న్యాయశాఖతో సమన్వయంగా పని చేసి సూర్యాపేట జిల్లా పోలీస్ పెండింగ్ లో ఉన్న కేసుల్లో 3884 కేసులను పరిష్కరించడం జరిగిందని సైబర్ మోసాలకు సంబంధించి 33 కేసుల్లో 11 లక్షల 50 వేల రూపాయలను బాధితుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 446 క్రిమినల్ కేసులు, 1582 ఈపెట్టీ కేసులు, 1856 యం.వి యాక్ట్, డ్రంకన్ డ్రైవ్ కేసులు పరిష్కరించడం జరిగినది అన్నారు. పోలీస్ శాఖ కోర్టులతో సమన్వయంగా పటిష్టంగా పనిచేయడం వల్ల ఈ కేసులు పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు. దీనికోసం ప్రణాళికతో పనిచేసి పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించాం అన్నారు. ఈ క్రమంలో బాగా పనిచేసిన జిల్లా పోలీస్ శాఖ సిబ్బందిని అభినందిస్తున్నాను అని తెలిపారు.అకాలంగా మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా భద్రత ఇన్సూరెన్స్ స్కీమ్.పోలీస్ ఆరోగ్య భద్రత ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ. నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సోమాని గారి కుటుంబానికి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేశారు. నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సోమాని నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదం ముందు మరణించడం జరిగినది. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రయాణ సమయంలో సిబ్బంది అత్యంత జాగ్రత్తలు పాటించాలని హెల్మెట్ ధరించాలని విధులకు ముందుగా బయలుదేరి సురక్షి తంగా గమ్యం చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిదిలో,పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మోతే, డిసెంబర్ 23 ప్రభాత వార్త...**
మండలంలోని మామిళ్లగూడెం సబ్‌స్టేషన్‌లో 33/11 కేవీ పీటీఆర్ షిఫ్టింగ్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పనుల కారణంగా మామిళ్లగూడెం, తుమ్మలపల్లి, మోతె గ్రామాలకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. వినియోగదారులందరూ ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆమె కోరారు.

## ఘనంగా నూతన గ్రామ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

**.నూతనకల్.. డిసెంబర్ 22 ప్రభాతవార్త..**
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులచే ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రత్యేక అధికారులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు.దీనితో నూతన గ్రామ పాలక వర్గం కొలువుదీరారు.నూతనకల్ మహేశ్వరం మల్లికార్జున్,ఎర్ర పహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్,దిర్శనపల్లి పాండవుల లింగన్న,పెదనెమిల సురకంటి లావణ్య మధు రెడ్డి,బికుమల్ల రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి,మాచినపల్లి గుగులోతు కోటేష్,లింగంపల్లి మాదాసు చిన్న వెంకన్న,మిర్యాల అనంతుల శ్రీనివాస్,చిల్పకుంట్ల అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య, వెంకేపల్లి ఇమ్మడి జయకుమార్, యడవల్లి జటంగి సరిత కృష్ణ యాదవ్,తాళ్లసింగారం జటంగి నాగలక్ష్మి ్మ గణేష్ యాదవ్,టీక్యా తండ లావుడ్య జ్యోతి సుధాకర్,



బక్కహేమ్లా తండా గుగులోతు కృష్ణ నాయక్,సోమ్లా తండా గుగులోత్ దీప శంకర్ నాయక్, అలుగునూరు కాస నరేందర్,కొత్త తండా బానోతు శ్రీను లు నూతన సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేసి గ్రామాలను సస్యశ్యామలంగా అన్ని రంగాలలో ముందుండేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సర్పంచ్

**తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం గ్రామ సర్పంచ్ ధరావత్ చిరంజీవి సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు వరించిన సర్పంచ్ మరియు నాతోపాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ఈరోజు రాఘవపురానికి ఎన్నికయ్యారు అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన రాజ్యాంగం వల్లే అని ఆయన అన్నారు అలాంటి మహనీయుని కీ నేను పూలమాల వెయ్యడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఆయన అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన సూచించారు ఆయన వెంట ఆ ఉప సర్పంచ్ మరియు గ్రామ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## పంచాయతీల నూతన పాలకవర్గం ప్రమాణం

**మోతె డిసెంబరు 23ప్రభాత వార్త**





మోతె మండలంలోని 29 గ్రామపంచాయతీలో సర్పంచ్ లు సొమవారం ఆయా గ్రామ పంచాయతీల్లో అట్టహసంగా ప్రమాణస్వీకారం చేశారు. ముహుర్తాలు చూసుకోని ప్రత్యేక పూజలు జరిపిన సర్పంచ్ లు స్పెషల్ అఫీసర్ల, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సర్పంచులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు , డీటీ పుష్ప ,ఎంపీ ఓ కృష్ణవంశీ ,ఏవో అరుణ, ఎంఈఓ గోపాలరావు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు , ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలంలో 16 గ్రామపంచాయతీల్లో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తొండ గ్రామంలో సర్పంచ్ భాష మల్ల స్వాతి భాస్కర్, వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్, కొక్య నాయక్ తండా సర్పంచ్ గూగులోతు ప్రేమ్ ప్రసాద్, మామిడాల సర్పంచ్ బొడ్డు సైదులు, జలల్ పురం సర్పంచ్ బెట్టం గణేశ్వరి రాజు, కోటియా నాయక్ తండా సర్పంచ్ ధరావత్ రామోజీ, రాజ నాయక్ తండా సర్పంచిగా భూక్య బిచ్చు నాయక్, మర్రికుంట తండా సర్పంచ్గా గుగులోత్ రోజా లక్ష్మణ్, సిద్ధి సముద్రం తండా సర్పంచ్ గా ధరావత్ సుజాత రాజశేఖర్, బండ్లపల్లి సర్పంచ్ గా బర్ల వెంకటేశ్వర్లు, గుండెపురి సర్పంచిగా కొమ్ము సోమన్న, తాటిపాముల సర్పంచ్ గా బోయపల్లి కిషన్, మొండి చింత తండ సర్పంచిగా లావుడియా శ్రీలత బాలాజీ, రాఘవపురం సర్పంచ్ గా ధరావత్ చిరంజీవి, చింతలకుంట తండా సర్పంచిగా రవీందర్, కే ఆర్ కే తండా సర్పంచ్ గా లగావత్ భగవాన్ నాయక్, మరియు ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి, ప్రభుత్వ సంక్షేమ





పథకాలను ప్రతి పేదవానికి అందేలా కృషి చేస్తానని అన్నారు. మాకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవంగా అయిన గ్రామపంచాయతీలలో ఇప్పటికే ఆ నిధులతో సీసీ రోడ్ల ఏర్పాట్లు ఆ గ్రామ ప్రజలు చేసుకుంటున్నారు. కొంతమంది సర్పంచులు ప్రమాణ స్వీకారానికి ముందు వారి ఇష్ట దైవమైన గుడిలోకి వెళ్లి ప్రత్యేక పూజలు ప్రార్థనలు చేసి వచ్చి సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు చేత ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గ్రేటర్ హాలియా వాసవి వనిత క్లబ్ హాలియా వారి ఆధ్వర్యంలోనేత్రదాన కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**
హాలియా మున్సిపాలిటీకి చెందిన మిట్టపల్లి విజయ భాస్కర్ రావు మేనత్త గంటె అనసూర్య సోమవారం మృతి చెందగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డోనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కరరావు డైమండ్ నేత్ర నిధివారికి సమాచారం అందించడంతో అనసూర్య కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించి ఒప్పించి వారి అంగీకారం తో అనసూర్య నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధి ద్వారా అగర్వాల్ హాస్పటల్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అనసూర్య కుటుంబ సభ్యులతో పాటు ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కరరావు, మిట్టపల్లి ప్రశాంత్, మిట్టపల్లి శివకుమార్,



మిట్టపల్లి పవన్, డైమండ్ నేత్రనిధి టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పల్లెల్లో పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. సాగర్ నియోజకవర్గంలో ఇటీవల రెండు మూడు విడతల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు సోమవారం ఆయా పంచాయతీ కార్యాలయాల్లో పదవి బాధ్యతలను స్వీకరించారు. అనుముల మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వాటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పి ఆర్ ఏ ఈ సైదులు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్గా అలుగుల బ్రహ్మానందరెడ్డి, ఉపసర్పంచిగా గార్లపాటి గోవర్ధన్ తో పాటు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీడీవో సుజాత మండలంలోని ఇబ్రహీంపేట సర్పంచిగా ఎడవల్లి వంశీకృష్ణా రెడ్డి, ఉపసర్పంచిగా ఎండి సర్వర్ తో పాటు వార్డు



సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా మండలంలోని వీర్లగడ్డ తండా కొప్పుల రమణ, కుపాస్పల్లి మల్ల వేణుగోపాల్, హా జారి గూడెం కూన్ రెడ్డి రెడ్డి భాస్కర్ రెడ్డి, చల్మారెడ్డి గూడెం జానపాటి అనూష, కొత్తాల బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మదారి గూడెం రిక్కల వసంత, తిమ్మాపురం అయితే బోయిన యాదమ్మ, అన్నారం కట్టా లక్ష్మమ్మ, చింతగూడెం తగుళ్ల అంజయ్య, రామడుగు మజ్జిగపు నర్సిరెడ్డి, యాచారం కుందూరు స్వాతి, కొరివేని గూడెం పేర్ల సుమతి, మారేపల్లి వడ్డేగోని సరస్వతి, ముక్క మాల కుక్కల వెంకటయ్య, పంగవానికుంట బద్రి శీను, పులిమామిడి మాలే అరుణ, పాలెం జిల్లా హరిబాబులు సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుమల మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఎడవల్లి నరేందర్ రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి సజ్జల రఘుపతి రెడ్డి ఉడుతూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**.నూతనకల్.. డిసెంబర్ 22 22 ప్రభాతవార్త**
కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గణిత సంబంధిత సూత్రాలను తెలియజేసే పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ జీవితంలో గణితం ఉపయోగాలను,ప్రాముఖ్యతను, గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ గూర్చిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,ముగుల్ల వెంకటనారాయణ,మహమ్మద్ మతీన్,నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధు,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, హేమలత,యాస్మిన్,సునీత, ప్రియాంక,స్వప్న,పావని,శృతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన

**త్రిపురారం, డిసెంబర్ 22. ప్రభాతవార్త:.**
భారీ పరిశ్రమలు, కర్మాగారాలలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల, విపత్తుల నివారణలో భాగంగా తక్షణ స్పందన తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా అగ్నిమాపక అధికారి సందేశ్ ల ఆధ్వర్యంలో మండలంలోని పెద్దదేవులపల్లి రెడ్డీస్ ల్యా బ్స్ లో సోమవారం మాక్ ఎక్సర్సైజుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్యాస్ లీకేజీ సంఘటన, అగ్ని ప్రమాదం, విస్ఫోటం, షార్ట్ సర్క్యూట్, భవనం కూలిపోయి డ్యామేజ్ అయిన పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అగ్నిమాపక, పరిశ్రమల, స్టేట్ కమాండ్ కంట్రోల్ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఎలా స్పందించాలో మాక్ ఎక్సర్సైజు నిర్వహించి పరిస్థితులను అన్ని విధాలుగా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఫ్యాక్టరీ ఇతర సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, సిబ్బందిని విపత్తు, విపత్కర పరిస్థితులలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం, ప్రమాద తీవ్రతను బట్టి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఒకవేళ ఫ్యాక్టరీ నుండి కెమికల్ రిలీజ్ అయినప్పుడు సమిష్టి కృషి అన్ని శాఖల సహకారంతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజల ప్రాణాలను కాపాడుతూ ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల సహకారంతో అవసరమైన అన్ని చర్యలపై మాక్ ఎక్సర్సైజ్ జనగామ జిల్లా పరిశీలకులు రేమండ్ బాబు రెండు గంటలపాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి సతీష్, జిల్లా వైద్యాధికారి శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ నరసింహ నేత, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ సైట్ హెడ్ చక్రవర్తి శంకరన్, ఈ ఎస్ డి హెడ్ వెంకట కొండలరావు, సైడ్ సేఫ్టీ హెడ్ డాక్టర్ రవికుమార్, హెచ్ ఆర్ హెడ్ జి. సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గాజుల ప్రమీల, స్టేడియం ఎస్ హెచ్ ఓ లు కృష్ణారెడ్డి, కాలుష్య నియంత్రణ బోర్డు డాక్టర్ పురుషోత్తం రెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు సిహెచ్ శ్రీనివాసులు, సాయి దీపక్, యాదగిరి తదితరులున్నారు.

చౌటుప్పల్ వార్త



## గ్రామ శాఖ అధ్యక్షుడిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరన

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 22 (ప్రభాత వార్త)**



పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కాసర్లపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజుతో పాటు బుషిపాక రమేష్, వేముల ఉపేందర్, నల్లగుంట్ల రవి, బొల్లం శ్రీశైలంలను కాంగ్రెస్ పార్టీ నుంచి తక్షణమే బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం తెలిపారు. సోమవారం మండల కేంద్రం అర్వపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాసర్లపహాడ్ గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ప్రజలపై కుర్చీలు విసిరి, కత్తులతో దాడి చేసి పార్టీ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించినందున జిల్లా అధ్యక్షుడి అనుమతితో పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఈ రోజు నుంచి వారికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.అలాగే, బహిష్కరించిన వ్యక్తులను ఎవరైనా పార్టీ నాయకులు లేదా కార్యకర్తలు ప్రోత్సహిస్తే, అలాంటి వారిపై కూడా పీసీసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కాసర్లపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా కూరాకుల యుగేందర్ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగా నసీర్ గౌడ్, అలాగే నాయకులు వల్లాల ఖాజా, మండల ప్రవీణ్, బొరోజు ఉపేందర్, సందీప్, అనిల్, బద్రి, మహంకాళి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్మోని సేవలు అభినందనీయం

**సూర్యాపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**



విజ్మోని సేవలు అభినందనీయం అని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండూరి ప్రకాశ్ ,విజ్మోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హెడ్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజ్మోని బ్రాంచ్ ను ప్రారంభించి మాట్లాడారు.ఇక్కడ గోల్డ్ లోన్ తో పాటు ఇతర దేశాల కరెన్సీ మార్పిడి, టూరిజం టికెట్స్ బుకింగ్ వంటి సేవలు అందించడం అభినందనీయం జిల్లా కేంద్ర ప్రజల తో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలని కోరారు.సూర్యాపేటలో విజ్మోని బ్రాంచ్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అంతర్జాతీయం గా ఉపగపడతాయని అన్నారు.ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వేంకట సుబ్బయ్య, మేనేజర్ వినయ్, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



.మండల పరిధిలోని అమరవరం గ్రామ సర్పంచ్ గా కర్నాటి శిరీష , ఉప సర్పంచ్ గా కర్నాటి వీరనాగిరెడ్డి, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీ కారం చేశారు. గామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా నన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.తమ గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లావణ్య, గ్రామ కార్యదర్శి చంటి, ఉస్తెల శ్రీనివాసరెడ్డి ,కదిర సైదిరెడ్డి , సింగతల వెంకట్ రెడ్డి ,సాతులూరి పెద్ద నర్సిరెడ్డి ,జిట్టబోయినవెంకన్న పాల్గొన్నారు

## . గరిడేపల్లి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**గరిడేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి నూతన సర్పంచిగా మేకపోతుల వెంకటమ్మ సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. మండలంలో అతి పెద్ద గ్రామపంచాయతీ గా పేరొందిన గరిడేపల్లి సర్పంచిగా బీసీ మహిళకు రిజర్వేషన్ అవకాశం లభించడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మేకపోతుల వెంకటమ్మ పోటీ చేసి 1042 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎంపీడీవో సరోజ వెంకటమ్మతో సర్పంచ్ గా ప్రమాణం చేయించారు. మనతోపాటు 14 మంది వార్డు సభ్యులతో ప్రమాణం కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్ గా మాతంగి సంజీవ ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ మాట్లాడుతూ మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ నీ అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమరి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పడతానని ఆమె తెలిపారు. తనమీద ఎంతో నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన గరిడేపల్లి గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గరిడేపల్లి లో నెలకొని ఉన్న ప్రజల సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పారదర్శకంగా పూర్తి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తనను గెలిపించిన ప్రజలందరూ ఐదు సంవత్సరాల తన పదవీ కాలములో కూడా పూర్తి సహకారాన్ని అందించి గ్రామాభివృద్ధికి పాటుపడినందుకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మేకపోతుల చంద్రయ్య, మేకపోతుల అఖిల్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి.

**మఠంపల్లి.డిసెంబర్22 ప్రభాతవార్త.**



తనమీద నమ్మకం తో మఠంపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మఠంపల్లి సర్పంచ్ ఏశమల్ల వీరా లక్ష్మి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో ఎంపీడీవో కే జగదీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ ఏశమల్ల వీరలక్ష్మి మాట్లాడుతూ తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో నెలకుని ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోయిపరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఆ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తపల్లి శౌరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి ప్రవంతి కిషోర్ రెడ్డి గాదె లూర్దుమ్మ రెడ్డి బోయపాటి అంతోన్ రెడ్డి కర్ని వెంకటేశ్వర్లు దైదరాయలు వల్లభ దాస్ హనుమంతు మల్లీ కంటి బుచ్చయ్య జానీ భాష వీరబాబు తవిడ బోయిన కృష్ణ జోష్ ఏశిమల్ల నరసయ్య వల్లపు దాసు జోష్ బాల గురవయ్య గాదె జయభరత్ రెడ్డి దిలీప్ రెడ్డి ఎక్స్ ఎంపిటిసి నరసయ్య మల్లారావు రాకేషతదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణిత మేధావి రామానుజన్ జయంతి

**మేళ్ళచెరువుడిసెంబర్ 22 ప్రభాతవా ర్త**



స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం సంధర్భముగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించా రు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులందరికి గణిత టాలెంట్ టెస్టు నిర్వహించి బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమాలలో సముద్రాల రమణకుమార్, రాజ్యలక్ష్మి, వెంకట్, రాజశేఖర్, రామక్రిష్ణ, అనూష, కళ్యాణి, రమాదేవి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్ లో టాయిలెట్లను వాడుకలోకి తేవాలి

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గల కొత్త బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పా టుచేసిన సులభ్ పబ్లిక్ టాయి లెట్స్ ను వినియోగంలోకి తేవా లని సామాజిక కార్యకర్త ఎస్ కే మన్సూర్ అలీ కోరారు.. సోమ వారం కొత్త బస్టాండ్ లో తాళం వేసి నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లను ఆయన పరిశీలించి మాట్లాడుతూ నిత్యం వందలాదిమంది ప్రయా ణం కోసం వచ్చే కొత్త బస్టాండ్ లో సులబ్ పబ్లిక్ టాయిలెట్స్ కు తాళాలు వేయడంతో ప్రయాణి కులైన వృద్ధులు మహిళలు విక లాంగులు మలమూత్రాల కోసం వెళ్లేందుకు ఇబ్బందులు పడుతు న్నారని సంబంధిత ఆర్టీసీ, మున్సిపల్ అధికారులు స్పందిం చి సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొత్త బస్టాండ్ పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించి త్వరలో అభివృద్ధి పునర్ నిర్మాణ పనులు చేపట్ట నున్న సందర్భంలో బస్టాండ్ లో సమ స్యలు అపరిష్కృతంగా ఉండ టం బాధాకరమని సంబం ధిత అధికారులు పూర్తిస్థాయి పర్య వేక్షణతో బస్టాండ్ లో ప్రయాణికుల టాయిలెట్ సమ స్యతో పాటు పారిశుద్ధ్యన్నీ మెరుగుపరచాలని కోరారు.

## మైహోం, మహాసిమెంట్కు ఉత్తమ అవార్డులు



**మేళ్ళచెరువుడిసెంబర్ 22 ప్రభాతవా ర్త**

స్థానిక మైహోం ఇండస్ట్రీస్, మహాసిమెంట్కు సోమవారం నోయిడాలోని జి.యల్. బజాజ్ ఇనిస్టిట్యూషన్ జాతీయస్థాయిలో నిర్వహించిన జాతీయ నాణ్యతా ప్రమాణాల సదస్సులో మహా సిమెంట్కు ఎక్సెంట్ అవార్డులు, ఉత్తమ అవార్డులు దక్కాయి. ఈ సంధర్భముగా పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు ఉద్యోగులకు, కార్మికులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## తహసిల్దార్ బండ కవితకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మండల తహ సీల్దార్ గా ఇటీవల పదవి బాధ్య తలు చేపట్టిన తహసిల్దార్ బండ కవితను పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శాలు వా తో సత్కరించి ఆహ్వానం పలి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం ప్రభు త్వ సంక్షేమ పథకాల కోసం వచ్చే నిరుపేద లకు ఆసరాగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చింతల పూడి ఉమామహేశ్వరరావు, నా యకులు గుండా గోపి, బలవంత్ సింగ్ తదితర నాయకులు పాల్గొ న్నారు

## గ్రామ అభివృద్ధే ధ్యేయం

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22 ,ప్రభాతవా**



హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామ సర్పంచ్ గా యరగాని రాధా నాగరాజు, ఉప సర్పంచ్ గా గడ్డం నాగయ్య, వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ రాధా నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో రోడ్లు ,డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ,పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, ఎరగని గురవయ్య, గూడెపు నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర విజ్ఞానంతో విద్యార్థులు రాణించాలి



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

విద్యార్థులు చదువులో భాగంగా గణిత శాస్త్రంలో రాణించి ప్రతిభతో ముందుకు సాగాలని ఎం డి ఆర్ పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి లు అన్నారు. సోమవారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా ఉపాధ్యా యులతో కలిసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్రం అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపెడుతుందని విద్యార్థులు గణితంలో రాణించి మేధావులు గా ఎదిగి సమాజానికి కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భం గా 500 మంది విద్యార్థులు గణిత విభాగంలో నూతన పరి శోధన అంశాలపై ప్రాజెక్టులను రూపొందించి వాటిని వివరించా రు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సి రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యా ర్థులు పాల్గొన్నారు. పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో..... పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. పాఠశాల ఎస్.డి సీ ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్ లు మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఎన్నో సమస్యలకు పరి ష్కారం చూపి గణిత మేధావిగా పేరు తెచ్చుకున్నారని ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు హరీష్, కృష్ణకుమారి, ఆమని సంధ్య, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటు లో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సర్పంచ్ అద్దంకి సైదేశ్వర రావు, లక్కవరం గ్రామ సర్పంచ్ గొవిని లింగస్వామిల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన సర్పంచులు పార్టీలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన గ్రామాల ప్రజలకు పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన సర్పంచులను, వార్డ్ మెంబర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు ,సయ్యద్ అబ్దుల్ నబీ, బెల్లంకొండ అమర్, గుత్తికొండ ప్రమీలా రమణారెడ్డి , యరసాని రామనరసమ్మ , పత్తిపాటి రమ్య ,నాగ రాజు, చెడుపంగు సౌజన్య ,నరేష్ ,వీరాంజనేయులు, వెంగళరావు, కట్ట సతీష్, సాములమట్టారెడ్డి ,పాపారావు, మట్టయ్య ,నరసింహా రావు, నాగేశ్వరరావు ,జయమ్మ, వసంత ,గోపి, శ్రీనివాస్ , సునీత,నరసయ్య ,భాస్కర్, నరసింహారావు ,గోపి ,కనకమ్మ పాల్గొన్నారు.

## తొలగిపోయిన ప్రత్యేక అధికారుల పాలన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనకు తెరపడింది. ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలతో పల్లెల్లో ప్రజలే ఎన్నుకున్న కొత్త పాలకవర్గాలు అధికారికంగా సోమవారం బాధ్యతలు స్వీకరించాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం చేయడంతో గ్రామ పాలనలో ప్రజాస్వామ్య ఉత్సాహం తిరిగి నెలకొంది.ఎన్నికల అనంతరం సంబంధిత మండల, జిల్లా అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొని పాలకవర్గాలకు బాధ్యతలను అప్పగించారు. రాజ్యాంగం, చట్టబద్ధమైన విధులపై అవగాహన కల్పిస్తూ గ్రామాభివృద్ధి దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**కొత్త పాలకవర్గాల ముందున్న సవాళ్లు.**

.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల ముందున్న ప్రధాన సవాళ్లలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్య, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, పన్నుల వసూలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కీలకంగా ఉన్నాయి. అలాగే గత పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునఃప్రారంభించడం, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం కూడా ప్రధాన బాధ్యతలుగా ఉన్నాయి.

**అధికారుల సూచనలు.**

..ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో అధికారులు మాట్లాడుతూ, సర్పంచ్ కేంద్రబిందువుగా గ్రామ పాలన సాగాలని, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సమన్వయంతో అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో నిబంధనలు పాటిస్తూ, అవినీతికి తావు లేకుండా పనిచేయాలని హితవు పలికారు.ప్రత్యేక అధికారుల పాలన నుంచి ప్రజాప్రతినిధుల పాలనకు మారిన ఈ ఘట్టం గ్రామీణ ప్రజాస్వామ్యంలో ఒక కీలక మలుపుగా నిలుస్తోంది. ఇక పల్లెల అభివృద్ధి కొత్త సారథుల చేతుల్లోనే ఉందన్న భావనతో గ్రామాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

## కొత్త సర్పంచుల ప్రమాణస్వీకారం

**.బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచులను, వార్డు సభ్యులను







బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారు నూతన సర్పంచులకు సూచించారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.అధేవిదంగా మండల కేంద్రంలో బీబీనగర్ సర్పంచ్‌గా పంజాల శ్రీనివాస్గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలసి ప్రమాణ స్వీకారం చేయగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగాతయారు, చేయాలి

**. సూర్యాపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఎస్.ఐ.ఆర్. నిర్వహణ, ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సమీక్షి ంచి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహిస్తూ ఓటర్ జాబితాలో జెండరు సవరణ, పేర్లు సవరణ, ఫొటో సవరణ తో పాటు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారి జాబితా, 40 సంవత్సరాల కంటే ఎక్కువ ఉన్న వారి జాబితా సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ గతంలో 2002 లో నిర్వహించడం




జరిగిందని, ఎస్.ఎస్.ఆర్. 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎస్.ఐ.ఆర్. 2002 జాబితాతో మ్యాపింగ్ ప్రక్రియ బూత్ స్థాయిలో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్. డేటా తో సరిపోల్చి చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆర్డీఓ లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాసులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎలక్షన్ డి టి వేణు సంబంధిత అధికారులు,

## సర్పంచ్ లుగా ప్రమాణ స్వీకారం

**.మాడుగులపల్లి, డిసెంబర్ 22ప్రభాత వార్త**





అట్ట హాసంగా ప్రమాణ స్వీకారం చేసిన గెలుపొందిన మాడుగులపల్లి మండల నూతన సర్పంచులు. మండల వ్యాప్తంగా సోమవారం నాడు మండలంలోని ఇందుగుల మినహా మిగతా గ్రామాలలో, ప్రత్యేక అధికారుల చేత ప్రమాణ స్వీకారం చేసి సర్పంచ్ పదవీనలంకరించారు. మాడుగులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఆరూరి నరేష్ చేత ప్రత్యేక అధికారి వంశీదర్ పంచాయతీ కార్యదర్శి ఖాసీం ప్రమాణ స్వీకారం చేయించగా, కల్వల పాలెం సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల చే, ప్రత్యేక అధికారి సత్యనారా యణ,పంచాయతీ కార్యదర్శి తంగేళ్ల నరేష్ రెడ్డి,జీపీఓ రామరావు పాల్గొన్నారు.గురప్ప గూడెం సర్పంచ్ గా పందిరి మారయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులచే, ప్రత్యేక అధికారి, సరోజ పావని ప్రమాణ స్వీకారం చేయించారుఆగమోత్కూర్ గ్రామ సర్పంచ్ గా, అండెం రేణుక యాదయ్య, చిరుమర్తి సర్పంచ్ గా కూరెళ్ల నాగమణి వెంకటా చారి, సీత్యా తండా సర్పంచ్ గా రాయపు లలిత వెంకన్న, పాములపాడు సర్పంచ్ గా కునుకుంట్ల అంజయ్య, పూసలపాడు సర్పంచ్ గా సైదిరెడ్డి, పోరెడ్డి గూడెం సర్పంచ్ గా జూలకంటి లలిత సైదిరెడ్డి. గంధ్ర వాణి గూడెం సర్పంచ్ గా బొబ్బిలి కావ్య, ఇసుక భాయి గూడెం సర్పంచ్ గా, తీగల లలిత,మొదలగు నూతన సర్పంచ్ లతో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులతో ప్రమాణ స్వీకారం చేసి, పదవి బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థులకు మాక్ పోలింగ్

**మోతె డిసెంబరు 23 ప్రభాత వార్త..**






మండలంలోని మామిల్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విదా ్యలయంలో సోమవారము విదా ్యర్థులకు మాక్ నమూనా పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఎన్నికల్లో పాల్గొనే అబ ్యర్థులతో నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఎన్నికలలో ఉత్సాహంగా పాల్గొని తమకు నచ్చిన అభ్యర్థిని బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానీ మియా మాట్లాడుతూ ఎన్నికలపై స్పష్టమైన అవగాహన కొరకు ఈ ఎన్నికలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ అజారుద్దీన్, డైరక్టర్లు ఆజాద్, సయ్యద్ మీరా, ప్రిన్సిపాల్ సపియా ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేయకుండానే ఉపసర్పంచ్ రాజీనామా

**గుండాల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఓ ప్రజాప్రతినిధి ప్రమాణస్వీకారం చేయకుండానే ఏకంగా తన రాజీనామా పత్రాన్ని నేరుగా అధికారులకు అందజేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలో ఉపసర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన రాస్తాపురం చంద్రయ్య, ఇంకా ప్రమాణ స్వీకారం చేయకముందే తన పదవికి రాజీనామా చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామ పాలనపై ఆశలు పెట్టుకున్న ప్రజలకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగిస్తోంది.వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంబంధిత ప్రజాప్రతినిధి మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ)కు లి



ఖితపూర్వకంగా లేఖ అందజేశారు..అయితే, ప్రమాణ స్వీకారం చేయకుండానే రాజీనామా చేయడం వెనుక నిజమైన కారణాలు ఏమిటన్నది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. కొందరు ఇది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమే అంటున్నా రు.ఈ అంశంపై గ్రామ సర్పంచ్ లేదా సంబంధిత అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉండగా, పూర్తి వివరాలు వెలువడితే స్పష్టత వచ్చే అవకాశముంది. అప్పటివరకు బండకొత్తపల్లి ఉపసర్పంచ్ వ్యవహారం గుండాల మండలంలో హాట్ టాపిక్‌గా కొనసాగుతోంది.

## గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

గ్రామ అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పాలకమండలి పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.మండలంలోని రాఘవపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డ్ మెంబర్లు తోరుపునూరి రవి గౌడ్ , న్యాలపట్ల అజయ్ గౌడ్, రక్తని పూర్ణిమ కుమార్ , కొమ్ము మంగమ్మ , పదవి ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో పాలక మండల సభ్యులు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, మాజీ సర్పంచ్ రక్తని స్వప్న కృష్ణ , మాజీ ఉపసర్పంచ్ అంబటి మంగమ్మ చంద్రయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ పెద్దలు ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# విపత్తుల నుండి అప్రమత్తతపై అవగాహన...

........ కోదాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

: విపత్తులు సంభవించినప్పుడు ప్రమాదం నుండి ప్రజలు ఎలా అప్రమత్తం అవ్వాలో మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా పట్టణంలో సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్ అలాగే తెలంగాణ ఆదేశాల మేరకు పట్టణంలోని అనంతగిరి రోడ్డు లోని పెద్ద చెరువు వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముందుగా మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో భాగంగా లో పెద్ద చెరువులో అగ్ని మాపక సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ వాలంటీర్లు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా కాపాడాలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఇద్దరు వ్యక్తులు చెరువులో మునిగిపోతుండగా వారిని పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి కాపాడారు, అలాగే గాయాలతో చెరువులో మునిగిపోతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి, ప్రథమ చికిత్స చేసి వెంటనే పక్కన ఉన్న హెల్త్ క్యాంప్ కి తరలించి చికిత్స అందించడం జరిగిదని, అలాగే సీరియస్ గా స్పృహ లేకుండా ఉన్న ఇద్దరు వ్యక్తులను అగ్నిమాపక ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి వారికి



సిపిఆర్ చేసి వెంటనే వైద్య శిబిరానికి చేర్చి కండిషన్ సీరియస్ గా ఉన్నందువలన మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని జనరల్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని, అలాగే బహుళ అంతస్తులో భారీ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలో కూడా అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించి చూపించారు. వరదలు వచ్చి ఇండ్లు స్లాబ్ లెవల్ కి వచ్చినప్పుడు వారిని ఏ విధంగా కాపాడాలో షిరిడి సాయి నగర్ లో ఈ వర్షాకాలంలో ముంపు గురైన ప్రజలను నాలుగు బస్సుల ద్వారా 125 మందిని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు తరలించి వారిని ఎలా రక్షించుకోవాలో ప్రదర్శించడం జరిగినది. వరదలు వచ్చినప్పుడు అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజల ను రక్షించడం జరిగిందని, భవిష్యత్ లో కూడా వరదలు సంభవిస్తే వరదలు ఎక్కువైనప్పుడు ఎలా స్పందించాలి, పడవలు, బోట్ల ద్వారా సహాయక శిబిరాలకు ఏ విధంగా చేర్చాలో ట్రైనింగ్ ద్వారా చూపించడం జరిగినదని, ముందస్తు ప్రణాళిక లో భాగంగా లోతట్టు ప్రాంతాలలో మునిగిన ఇండ్ల నుండి ప్రజలను సహాయక శిబిరాలకు పడవల నుండి యన్ డి ఎఫ్,ఎస్ డి ఎఫ్ బృందం వారు రక్షించేలా మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా చూపించటం జరిగిందని తెలిపారు. వరదలు వచ్చినపుడు రెవిన్యూ, ఫైర్, పోలీస్, ఇరిగేషన్, మెడికల్, మున్సిపాలిటీ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ బి, ఎలక్ట్రిసిటీ అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ నేడు మాక్ డ్రిల్ ద్వారా భవిష్యత్ లో ఏమైనా వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వారిని వారు సొంతంగా రక్షించుకునేలా ప్రజలకు అవగాహనా కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డీఎస్ఓ మోహన్ బాబు, డిప్యూటీ సీఈవో శిరీష, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేట గ్రామపంచాయతీకి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపట అందజేత



మర్రిగూడ /గట్టుప్పల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

సోమవారం సర్పంచ్ పదవీ ప్రమాణోత్సవ కార్యక్రమంలో భాగంగా అంతంపేట గ్రామ సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతంపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వెల్మకన్నె సర్పంచిగా రావుల స్వప్న రమేష్ ప్రమాణస్వీకారం



మర్రిగూడ /గట్టుప్పల్, డిసెంబర్ 22 :ప్రభాతవార్త +

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రావుల స్వప్న రమేష్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మాట్లాడుతూ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, ప్రజల విశ్వాసం మరియు ఆశీర్వాదాలతో ఈ గౌరవ బాధ్యతలను స్వీకరిస్తున్నానని తెలిపారు. గ్రామాభివృద్ధినే లక్ష్యంగా, ప్రజా సంక్షేమాన్నే మార్గదర్శకంగా తీసుకొని నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తానని అన్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పేదల సంక్షేమం, యువత–మహిళల అభ్యున్నతి, రైతుల సంక్షేమం వంటి అంశాల్లో తీసుకునే ప్రతి నిర్ణయం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చాపల మారయ్య, రావుల ఐలయ్య, దెందే బీరప్ప, కంపే దుర్గయ్య, రావుల ఎల్లప్ప, భీమనపల్లి సత్తయ్య, రుద్రగోని వెంకటేశం, వనం రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష

నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

:కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారము ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పందిటి నవీన్ కుమార్ మాదిగ పాల్గొని మాట్లాడారు. రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దీక్షకు తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగురు రాజు మాదిగ, విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు నూక పొంగు గురవయ్య, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు దున్న వంశీ, మాతంగి జాను, ఆకాష్, నికిత్, రోహిత్, నమృత్ పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి..

..... కోదాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



ఇంధన వినియోగదారులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నాణ్యమైన వస్తు సేవలను అందించాలని స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అడ్లూరు కాలనీ క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అంజన్ ఫిల్లింగ్ స్టేషన్లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలన్నారు. పరిమాణము నాణ్యత విషయాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వినియోగదారులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా పెట్రోల్ డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు,కేఎల్ఎన్ ప్రసాద్, కార్మికుల అంజన్న గౌడ్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్



మర్రిగూడ డిసెంబర్ 22 ప్రభాతవా

మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన వల్లముల సంతోష్ ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్థులకు ఇచ్చిన హామీని అమలు చేసి మాటకు కట్టుబడి ఉన్న నాయకుడిగా నిలిచారు. ప్రచారంలో భాగంగా గ్రామానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని, గ్రంథాలయాన్ని స్థాపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ప్రమాణ స్వీకారం చేసిన రోజే తన సొంత నిధులతో కొనుగోలు చేసిన నూతన అంబులెన్స్‌ను గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్థులకు తక్షణ సేవలందించేందుకు ఈ అంబులెన్స్ ఉపయోగపడనుంది. సర్పంచ్ ప్రమాణ స్వీకారం రోజే అంబులెన్స్‌ను అందించడం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలను కలిగించింది. ఎన్నికల హామీలను మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపం దాల్చడంపై గ్రామస్థులు సర్పంచ్ వల్లముల సంతోష్‌ను అభినందించారు.

## హాస్పిటల్ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

. కోదాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

పట్టణంలో 26 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పటల్ భవనాన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్మిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హాస్పిటల్ లో అందుతున్న డయాలసిస్ సేవల గురించి అడిగి తెలుసుకోగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే డయాలసిస్ సేవలు అందించటంలో ప్రథమ స్థానంలో ఉండటంతో సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ ప్రసూతి సేవలు పెంచే విధంగా వైద్యులు,సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె సీతారామరావు, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, హాస్పటల్ సూపరిడెంట్ దశరథ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,తహసిల్దార్ వాజిద్ అలీ, గైనకాలజిస్ట్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడ అభివృద్దే లక్ష్యం : రాపోలు

మర్రిగూడ డిసెంబర్ 22 ప్రభాతవా

స్తోమవారం శివన్నగూడ గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణంగా కాకుండా ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని సర్పంచ్ రాపోలు యాదగిరి అన్నారు. ఎన్నికలు ముగిశాయని, ఇక రాజకీయం పక్కన పెట్టి గ్రామ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. తాను ఏ పార్టీకి, ఏ వర్గానికి చెందిన సర్పంచ్‌ని కాదని, శివన్నగూడ ప్రజలందరి సర్పంచ్‌నని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని 12 మంది వార్డు సభ్యుల సహకారంతో, ఒక కుటుంబంలా కలిసి మెలిసి శివన్నగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, మాటలతో కాదు, చేతలతోనే మార్పు చూపుతానని అన్నారు. గ్రామంలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణం, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బస్టాండ్ లో టాయిలెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. తాను గెలిచింది అధికారం చలాయించడానికి కాదు, సేవ చేయడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. "నేను మాటల సర్పంచ్‌ని కాదు.. చేతల సర్పంచ్‌ని" అని తన పనితీరుతో నిరూపిస్తానని అన్నారు. శివన్నగూడలో మార్పు మొదలైందని, ఆ మార్పును, నిజమైన అభివృద్ధిని ప్రజలు రాబోయే రోజుల్లో కళ్లారా చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల సలహాలు, సూచనలు తనకు ఎల్లప్పుడూ అవసరమని, అందరి సహకారంతో శివన్నగూడను ఆదర్శ గ్రామంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు.

# కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**మునగాల, డిసెంబరు 22, ప్రభాతవార్త**

:మునగాల మండల వ్యాప్తంగా కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా మునగాల మండల మండల కేంద్రంలో నూతన సర్పంచి గా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తో ప్రత్యేక అధికారి మండల తాసిల్దార్ సరిత ప్రమాణ స్వీకారం చేయించారు. వారితోపాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్ ల తో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలోని కృష్ణా నగర్ లో బేతం లలిత, నారాయణగూడెం లో వెంకటేశ్వర్లు, ఆకుపాముల లో విలసకవి వసుంధర, కొక్కిరేణి లో దాసరి శ్రీను, మాదారం లో ఆరే సురేందర్ రెడ్డి, జగన్నాధపురం లో బోల్లం యమునా, వెంకట్రాంపురం లో భూషి వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి గూడెం లో పాలకూరి రాములమ్మ, నరసింహాపురం లో వేమూరి సత్యనారాయణ, కోదండరాంపురం లో బొబ్బిలి లవణ, ముకుందాపురం లో కొల్లపూరి రాములమ్మ, కలకోవ లో మండవ వెంకటాద్రి, నేలమర్రి లో రామపంగు సుందరయ్య , రేపాల లో మొగిలిచర్ల సత్యనారాయణ, గణపవరం లో అమరబోయిన మట్టయ్య, లో బరాకత్ గూడెంలో చల్ల గురవయ్య, తాడ్వాయి లో కొలిశెట్టి రాంబాయమ్మ, విజయరఘుపురం లో సుంకరి పిచ్చయ్య, నరసింహుల గూడెం లో కుంచం ఇందిరా, సీతానగరం లో బాదావత్ వీరయ్య లను మండల వ్యాప్తంగా సర్పంచులు గా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో పదవి బాధ్యతలు చేపట్టారు వీరితో పాటు ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్ ల ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ నరేష్ ,ఏపీవో శైలజ, గ్రామపంచాయతీలో కార్యదర్శులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరం

**అనంతగిరి డిసెంబర్ 22 ప్రభాత వార్త:**



రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి తెలిపారు.సోమవారం మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్స వం పురస్కరించుకొని లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని,ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.మానవసేవలో భాగంగా లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని,వంద మందికి పైగా దాతలు రక్తం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగ రామతారక,సత్యనారాయణ రెడ్డి,ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులు,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**చిలుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవా**

చిలుకూరు మండలంలోని బేతవోలు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎం గురువయ్య హాజరై మాట్లాడారు శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని రామానుజన్ పేదరికం నుండి ఉన్నత స్థానానికి ఏ విధంగా ఎదిగింది విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా గణితం కు సంబంధించి వివిధ క్రీడలు విద్యార్థులకు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చందా శ్రీనివాస్, వీరబాబు, కల్పన, మైసయ్య, ఉపేందర్, వెంకన్న, నరసింహారావు,చౌరీ పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన చిలుకూరు

**చిలుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవా**



గణిత మాంత్రికుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి వివిధ రంగాలలో లో చిలుకూరు జెడ్పి హైస్కూల్ విద్యార్థులు మండల ఫస్ట్ ర్యాంకు సాధించారు. ఇంగ్లీష్ ఫస్ట్ ప్రైస్ బి. శ్రీరామ్, తెలుగు మీడియం ఫస్ట్ ప్రైజ్ వెంకట గోపి, రెండో బహుమతి వర్షిత లు విజయం సాధించినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీషు తెలుగు మీడియాలలో రాణించడం ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అధ్యాపకులు అభినందించారు.

# సింగారం ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు.

**రాజపేట డిసెంబర్ 22 ప్రభాతవార్త**

.. రాజాపేట మండలం సింగారం ఉన్నత పాఠశాలలో భారత గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస.. రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత..దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. . ఈ.. కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రత్యేకంగా గణిత క్విజ్, గణిత టి.ఎల్.ఎమ్, గణిత థియరీ మెటీరియల్తో నిర్వహించిన గణిత మేళా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల సృజనాత్మకత, తార్కిక ఆలోచన శక్తి ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పాలకవర్గం సభ్యులు సర్పంచ్ కొండా ప్రమీల పండరి , ఉప సర్పంచ్ కొవ్వూరి కరుణాకర్, వార్డు సభ్యులు హాజరై, విద్యార్థులు నిర్వహించిన గణిత మేళా ప్రదర్శనను తిలకించి ప్రతిభను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. రవీంద్ర రెడ్డి నూతన పాలకవర్గాన్ని ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ ప్రమీల పండరి తమ స్వంత నిధులతో విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి గణిత ఉపాధ్యాయులు రామ కృష్ణని శాలువ,పూల మాల తో ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ , గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# రాజకీయాల్లో ధనబలం కంటే ప్రజాబలం గొప్పది- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



రాజకీయాల్లో ధనబలం కంటే ప్రజాబలం ఎంతో గొప్పదని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తే రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన నూతన సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, వార్డు సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం కొద్దిమందికే దక్కే గొప్ప అవకాశమని అన్నారు. తాను 44 సంవత్సరాల క్రితం వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేశారు. తన స్వగ్రామమైన ఉరుమడ్ల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో గ్రామంలో సుమారు రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అధికార పార్టీలో కొనసాగడం వల్లనే గ్రామంలో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా విశ్వసనీయతతో వ్యవహరించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీఓ మనోహర్, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గుత్తా వెంకట్రామిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల లింగయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పల్లపు బుద్ధుడు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అనంతగిరి డిసెంబర్ 22 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ సమీపంలో గల కోదాడ నుండి ఖమ్మం ప్రధాన రహదారి పక్కన ట్రినిటీ ఫిల్లింగ్ స్టేషన్ ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ అందజేసి వాహనదారుల మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కొలువుదీరిన పాలకవర్గం



**చిలుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవా**

మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్స్ సోమవారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా గ్రామాల ప్రజల సమక్షంలో ప్రత్యేక అధికారులు, సెక్రెటరీ లు నూతన పాలకవర్గాల కు బాధ్యతలు అప్పగించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో అర్చకులు పూజలు నిర్వహించి సర్పంచులు తమ కుర్చీలో ఆసీనులై బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డు సభ్యులకు పలువురు పుష్పగుచ్ఛాలు అందించి శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఏకగ్రీవ చేసిన గ్రామ సర్పంచులు ఆ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బిహారీ కూలీ మృతి

**హుజూర్ నగర్ క్రైమ్ ,డిసెంబర్ 22 ,ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణంలో ని రైస్ మిల్లు లో వరి పొట్టు లోడు చేస్తున్న లారీ నుంచి పడి ఓ బిహారీ కూలి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది . తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ స్టేట్ నలంద జిల్లా నుంచి వచ్చిన కూలీలు హుజూర్ నగర్ తో పాటు చుట్టుపక్కన ఉన్న రైస్ మిల్లులలో వరి పొట్టు ను లోడ్ చేసుకుని ఆంధ్ర లోని పలు బాయిలర్ల ఖర్మగారాలలో అన్ లోడ్ చేస్తుంటారు. అదే క్రమం లో పట్టణంలోని మిరియాలగూడ రోడ్ లో ఉన్న సాయి వెంకట రమణ పారబాయిల్డ్ రైస్ మిల్ లో లోడ్ చేయటానికి లారీ పైకి ఎక్కుతుండగా బుద్దాపుల్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ దాస్ (26) ప్రమాదవశాత్తు క్రింద పడ్డాడు . అక్కడే ఉన్న కూలీలు 108 సమాచారం అందించి ఏరియా ఆసుపత్రికి తరలించారు . అక్కడ వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ లు రాజ్ కుమార్ దాస్ అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చరీకి తరలించారు .మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని కూలీలు చెప్పారు .

## టంగుటూరు గ్రామాన్ని ఆదర్శ తీర్చిదిద్దుతా :

ఆలేరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త:

ఆలేరు మండలం టంగుటూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని నూతన సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ భాగస్వాముల్ని చేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు, రాజకీయాలను పక్కనపెట్టి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిధుల సాధనకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని, గ్రామ పంచాయతీని ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రతి వారం గ్రామస్థులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రజల సూచనలు, సలహాలను స్వీకరిస్తానని చెప్పారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీ రూరల్ పోల్ కు అనుబంధంగా ఆర్ట్ సంస్థ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గుండ్రాంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ స్వాతి మాట్లాడుతూ.. ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకుని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత అన్నారు. తల్లిదండ్రుల సంపాదనలో కొంత మొత్తాన్ని పిల్లల భవిష్యత్తు కోసం బ్యాంకులలో పొదుపు చేయాలని సూచించారు. బ్యాంకులలో పొదుపు ఖాతాను సక్రమంగా వాడినట్లయితే బ్యాంకు నుంచి మనం సూక్ష్మ రుణాలను పొంది కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. కేంద్ర పథకాలపైన పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైనటువంటి లింకులను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలను ఎవరితో చెప్పకూడదని తెలిపారు. ఈసందర్భంగా కళాజాత బృందం విద్యార్థులకు ఆటపాట, మ్యాజిక్ ల ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అంజయ్య, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కందాల చంద్రారెడ్డి ఉపాధ్యాయులు సబీహా, బుచ్చిరెడ్డి, లీలావతి, వహీద్, వెంకన్న, విద్యావాలంటీర్ చందన, కళాకారులు రాఘవేంద్ర, మల్లిఖార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గాల ప్రమాణస్వీకారం



చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

:చిట్యాల మండలంలోని గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సోమవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. మండలంలోని చిన్నకాపర్తి, వట్టిమర్తి, వనిపాకల గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆవుల సుందర్, మేడి శ్రీలత శ్రీను, కోన్ రెడ్డి మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరెగూడెంలో నూతన సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం, సుంకెనపల్లిలో ఆవుల సునీత యాదయ్య, ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీభిక్షం, వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి, పిట్టంపల్లిలో అందె అండాలు రాములు, ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ యాదయ్య, ఏపూర్ లో పాలెం మహేష్, తాళ్లవెల్లెంలలో జోగు సురేష్, నేరడలో మిర్యాల వెంకటేశం, వెంబావిలో గుణగంటి ఆలివేలు వెంకన్న, గుండ్రాంపల్లిలో బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహ్మా గౌడ్, పేరేపల్లిలో రూపని సోనియా లింగస్వామి, బోయగుబ్బలో రేగులగడ్డ స్వామి, బొంగోనిచెరువులో కట్ట ఆశయ్యలు సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు మద్యం సేవించనని ప్రమాణం చేసిన నూతన సర్పంచ్

తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవా ర్త



ఐదు సంవత్సరాలు మద్యం సేవించనని ,సేవించే వాళ్లను ప్రోత్సహించనని తుర్కపల్లి మండలం గుజ్జవాని కుంట తండా నూతన సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ ప్రమాణ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యానికి బానిసై విలువైన జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారని, కొందరు యాక్సిడెంట్లలో తమ ప్రాణాలు పోగొట్టుకొని భార్యా పిల్లలకు తల్లిదండ్రులకు తీరని బాధను మిగిలిస్తున్నారని, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గా నేను మొదటి అడుగు వేస్తున్నానని, నా అడుగు ఒక మార్పు క్రియేట్ చేస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు

## బాల్య వివాహాల నిరోధకంపై అవగాహన



తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో బాల్య వివాహాల నిరోధకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి మాధవి లత బాల్య వివాహ నిరోధక చట్టం 1929 పై అవగాహన కల్పించారు. శిక్షలు షెడ్యూల్ ట్రైబ్స్ సంవాద్ పథకం అంశంపై వివరించారు న్యాయ సేవా సంస్థ రూపొందించిన కరపత్రాలను అందజేశారు .అనంతరం ఆదరణ జిసిఎం బాలల రక్షణ కేంద్రాలను సందర్శించి తగు సూచనలు చేసి బాలల హక్కులు బాల్యవివాహ నిషేధంపై వ్యాసరచన పోస్టర్ మేకింగ్ పోటీల్లో పాల్గొన్న వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నుండి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాది జి నాగరాజు పాల్గొన్నారు

## నక్ష బాటను గుర్తించిన అధికారులు

రాజపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

కబ్జాకు గురైన నక్ష బాటను ప్రభుత్వ అధికారులు గుర్తించారు. వివరాల్లోకెళితే మండలంలోని బొందుగుల గ్రామంలోని ఓ ప్రైవేట్ వెంచర్ లో నక్షబాట కబ్జాకు గురైందని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ అధికారులు సోమవారం రోజు సర్వే చేపట్టారు. నక్ష బాటని గుర్తించారు.రెండు రోజుల్లో వెంచర్ యాజమాన్యులు గ్రామస్తులకు బాటను పునరుద్ధరించి అందుబాటులోకి తేవాలన్నారు.లేనిపక్షంలో ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామస్తులకు బాటను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సత్యం,జిపిఓ కవిత గ్రామస్తులు రమేష్,మహేష్, రాజు, భాను, జేకరయ్య, ఐలయ్య, కర్ణాకర్,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదా దేవి జయంతి వేడుకలు

ఆలేరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి దివ్య జనని శ్రీ శారదా మాత నుండి క్రమశిక్షణ, స్వచ్ఛత, నిర్భయత్వం వంటి ఉత్తమ గుణాలను అలవర్చుకోవాలని హైదరాబాద్ రామకృష్ణ మఠం పూజ్య స్వామి తత్పదానందజీ మహరాజ్ అన్నారు.సోమవారం పట్టణం లో శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించిన శ్రీ శారదా దేవి 173వ జయంతి వేడుకలకు ఘనం గా నిర్వహించరూ. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన స్వామీజీ మాట్లాడుతూ, నేటి సమాజంలో కుటుంబ విలువలు తగ్గిపోవడం బాధాకరమని, శారదా మాతను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మంచి గృహిణి, ఉత్తమ వ్యక్తిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ శ్రీ సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ, స్వామి వివేకానందతో పాటు ఎందరో శిష్యులకు మార్గదర్శకత్వం చేసిన మహనీయురాలు శ్రీ శారదా మాత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ల జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం. కృష్ణమూర్తి, వేముల భవాని, వి. స్వాతి, ఎం. మోనిక, ఆర్. పద్మలతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద పిల్లలను అక్కున చేర్చుకున్న ఎస్ వీ ఎన్ పాఠశాల



యాదగిరిగుట్ట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలోని ప్రముఖ విద్యాసంస్థ ఎస్ వీ ఎన్ డిజిటల్ స్కూల్ 30 వసంతాల వేడుకలను త్రిలుమినా సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి



ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్, గొట్టి పర్తి హిమాంశులు ఆయనకు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎస్.వీ.ఎన్ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎస్.వీ.ఎన్ సంస్థను నా సొంత పాఠశాలగా భావిస్తాను. గత మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడం అభినందనీయం అని కొనియాడారు. పాఠశాల పురోభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతుగా అన్ని రకాల సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన చోట ప్రభుత్వ పరంగా తగిన సాయం అందేలా చూస్తానని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ దూసుకుపోతున్న ఈ సంస్థ అభివృద్ధిలో తాను ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని స్పష్టం చేశారు. ఉత్సాహంగా సాగిన వేడుకలు 1995లో గొట్టిపర్తి భాస్కర్ దార్శనికతతో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ వృతిక్ ఆధ్వర్యంలో అద్భుతంగా రాణిస్తోందని అతిథులు కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ నెల 31 వరకు కొనసాగే ఈ త్రిలుమినా ఉత్సవాల్లో అకడమిక్ ఎగ్జిబిషన్, క్రీడా పోటీలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం వంటి కార్యక్రమాలు ఉండనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లిలో ఘనంగా గణిత దినోత్సవం

తుర్కపల్లి ,డిసెంబర్ 22 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టుల్లో వీరారెడ్డిపల్లి విద్యార్థులు తెలుగు మీడియం లో దొనికేనా అకిత్ కుమార్ ప్రథమ స్థానం, కొంతం మనోజ్ కుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, గణిత ఉపాధ్యాయుడు షేక్ బిక్కం సాహెబ్, సీనియర్ ఉపాధ్యాయుడు కచ్చి గళ్ళ మల్లయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ధనాత్మక ప్రదర్శనలు చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించి సంతోషం వ్యక్తం చేశారు

## పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ గా నన్నూరి శ్రీనివాస్ రెడ్డి.

బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



: మండల కేంద్రంలోని పిఎసిఎస్ బీబీనగర్ సంఘానికి సహకార శాఖ పర్సన్ ఇన్చార్జిగా నన్నూరి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పిఎసిఎస్ సంఘం కమిటీలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయనకు పర్సన్ ఇన్‌చార్జ్!!గా నియమించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం సహకార సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ ఎం. శివశంకర్, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన దండెం అనిత ప్రభాకర్

బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



మండలంలోని మహదేవపురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా దండెం అనిత ప్రభాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్ గా చెవుల భవాని కర్ణాకర్ రెడ్డి, వార్డు సభ్యులుగా గాండ్ల రమేష్, మునిగళ్ళ నాగమణి జంగయ్య, మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, దండెం జహంగీర్ లు బాధ్యతలు స్వీకరించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు నూతన పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



రామన్నపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన పలు గ్రామాల సర్పంచుల ప్రమాణస్వీకారోత్సవానికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. రామన్నపేట పట్టణ సర్పంచ్ గా ఎన్నికైన గర్గ సత్యనారాయణ, ఉప సర్పంచ్ గా ఎన్నికైన మోటె రమేష్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసి వారికి పలు సూచనలు చేశారు. అలాగే కొమ్మాయిగూడెం సర్పంచిగా గెలుపొందిన మారేపల్లి మల్లారెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. నీర్నెములలో కందిమల్ల గోపాల్ రెడ్డి తదితర గ్రామాల్లో గెలుపొందిన సర్పంచుల ప్రమాణ స్వీకారం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు ఆ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం.

చివ్వేంల, డిసెంబర్22, ప్రభాతవార్త:



గ్రామ పంచాయితీ ఎన్నికలు ముగియడంతో సోమవారం గ్రామ పంచాయితీల్లో నూతనసర్పంచులు కొలువుదీరారు. చివ్వెంల మండల కేంద్రంతో పాటు బండమీదిచందుపట్ల,వల్లభాపురం, ఉండ్రుగొండ, గుంజలూరు, ఐలాపురం, లక్ష్మీ ్మనాయక్ తండా, పాండ్యానాయక్ తండా తో పాటు వివిద గ్రామాల్లో ఎంపీడీ సంతోష్కుమార్, ఏంపీఓదయాకర్,ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు నూతన సర్పంచులతో ప్రమాస్వీకారం చేయించారు. ఈసందర్భంగా పుష్పగుచ్చాలు, శాలువాతో సన్మానించారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం గడ్డం వెంకటస్వామి పోరాటం చేశారు.

సూర్యాపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం గడ్డం వెంకటస్వామి పోరాటం చేశారని ఆయన సేవలని కొనియాడారు.. ఆయన బాటలో పయనిస్తూ గడ్డం వెంకటస్వామి ఆశయాలను సాధించాలని కోరారు, ఈ కార్యక్రమంలో డీఎ వో శ్రీధర్ రెడ్డి , డీఈవో అశోక్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపర్డెంట్లు, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో నూతన సర్పంచుల ప్రమాణాలు

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్ లతో పాటు 236 మంది వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రాజ్యాంగ బద్ధంగా అంతఃకరణ శుద్ధితో గ్రామాల అభివృద్ధికి రాజకీయాల కతీతంగా పనిచేస్తామని అధికారులు, అభిమానులు వివిధ పార్టీల నేతల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గెలుపొందిన ఆయా సర్పంచులకు మద్దతు తెలిపిన రాజకీయ పార్టీల నేతలు, అభిమానులు పూల మాలలతో పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలములోని నేలపట్ల గ్రామ సర్పంచ్ గా గంగాపురం వసంత నాగేష్ గౌడ్ (కాంగ్రెస్), స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ గా భీమిడి ప్రదీప్ జి (కాంగ్రెస్), చింతలగూడెం గ్రామ సర్పంచ్ గా ముస్కు అంజిరెడ్డి (కాంగ్రెస్), చిన్న కొండూరు గ్రామ సర్పంచ్ గా తీగుళ్ల చంద్రయ్య (కాంగ్రెస్), ధర్మోజిగూడెం గ్రామ సర్పంచ్ గా జువ్వి నరసింహ (కాంగ్రెస్), దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్ గా సురుగు గౌరీ శ్రీనివాసులు (కాంగ్రెస్), కైతాపురం గ్రామ సర్పంచ్ గా ఎల్మ రామలింగేశ్వర్ రెడ్డి (కాంగ్రెస్), మసీదుగూడెం గ్రామ సర్పంచిగా మర్రి వంశీధర్ రెడ్డి (కాంగ్రెస్), ఎల్లంబావి గ్రామ సర్పంచ్ గా గంజి వనజ కృష్ణ (కాంగ్రెస్), పీపల్ పాహాడ్ గ్రామ సర్పంచ్ గా పులనగారి నాగేశ్వరి అశ్వినీ కుమార్ (కాంగ్రెస్), దామెర గ్రామ సర్పంచ్ గా సాతిరి శ్రీధర్ రావు (కాంగ్రెస్), దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గా గిర్కటి నిరంజన్ గౌడ్ (బీఆర్ఎస్), అంకిరెడ్డి గూడెం గ్రామ సర్పంచిగా సుర్వి మల్లేష్ గౌడ్ (బీఆర్ఎస్), కుంట్లగూడెం గ్రామ సర్పంచిగా అన్యాలపు నరేష్ (బీఆర్ఎస్), జై కేసారం గ్రామ సర్పంచిగా సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి (బీఆర్ఎస్), పంతంగి గ్రామ సర్పంచ్ గా కాకి శ్రీలత సుందరయ్య (బిఆర్ఎస్), పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ గా గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్ (బీఆర్ఎస్), తూఫ్రాన్ పేట గ్రామ సర్పంచిగా బట్టుతట్ల రాధిక శ్రీశైలం (బీఆర్ఎస్), ఎనగంటి తండా గ్రామ సర్పంచ్ గా కరెంటోతు రాజు నాయక్ (బీఆర్ఎస్), కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ గా కరిమికొండ స్వప్న అశోక్ (బిజెపి), అల్లాపురం గ్రామ సర్పంచ్ గా టేకుల మంజుల దిలీప్ రెడ్డి (బిజెపి), గుండ్లబావి గ్రామ సర్పంచ్ గా నందగిరి వెంకటేష్ (బిజెపి), కాట్రేవు గ్రామ సర్పంచిగా బోయ మహేంద్రమణి శరత్ కుమార్ (బిజెపి), ఆరెగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నపల్లి ధనలక్ష్మి ్మ వెంకట్ రెడ్డి (స్వతంత్ర), ఎల్లగిరి గ్రామ సర్పంచిగా రిక్కల మహేందర్ రెడ్డి (స్వతంత్ర) లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం ను గ్రామ ప్రజలు, అభిమానులు, నాయకులు అభినందించారు. గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గాల పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, రూరల్ సీఐ రాములు ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## మానవత్వం ఉన్న వాళ్ళకి పదవి ఉండాలి ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22 ప్రభాతవా




మ్తానవత్వం ఉన్నవాళ్ళకి పదవులు.. పదవీ ఉన్నవారికి మానవత్వం ఉండాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతన సర్పంచులుగా గెలుపొందిన వారు సోమవారం ఆయా గ్రామపంచాయతీలో అట్టహాసంగా పదవి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మెజారిటీతో గెలుపొందిన సంస్థాన్ నారాయణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉప్పల విజయలక్ష్మి ్మ లింగస్వామి పదవి స్వీకరణ పదవి ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన సర్పంచిని ఘనంగా సత్కరించారు. పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపదాలన్నారు. నారాయణపురంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.





అతిపెద్ద భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గా పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేనికంటి సత్యం , సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ఘన విజయం సాధించిన అన్న మల్లేష్ సోమవారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పదవి ప్రమాణస్వీకారంలో పదవి బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజలు నూతన సర్పంచులు ఘనంగా సత్కరించారు.


## .3నూతన సర్పంచ్ సునీతకు సన్మానం

**మాడుగులపల్లి, డిసెంబర్ 22ప్రభాత వార్త**



నూతన సర్పంచ్ గా, సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన కల్వల పాలెం గ్రామ సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు లకు, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచ్ లందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలనీ మాట్లాడారు.

ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులుకొలువు దీరిన కొత్త సర్పంచ్లుగుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్తగ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ గుండాల మండలంలోని పలు గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. తుర్కలషాపురం, గుండాల, వస్తా కొండూరు, పెద్ద పాడిశాల, అనంతారం, సీతారాంపురం, సుద్దాల, వంగాల బండ కొత్తపల్లి ,అంబాల, రామారం గంగాపురం, నూనెగూడెం మరిపడిగ, ,వెల్మజాల, కొమ్మాయిపల్లి, బూర్జుబావి, బ్రాహ్మణపల్లి,వంగాల తదితర గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా గుండాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపిడిఓ చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, గ్రామ కార్యదర్శి మునోహర్ నూతన సర్పంచ్ దేవనబోయిన అయిలయ్యతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు దేవనబోయిన అయిలయ్య, గడ్డమీది మహోదయ, కాళి మంజుల వెంకన్న, రణమళ్ళ అనిత శ్రీనివాసరెడ్డి, పెండ్యాల వినోద్ కుమార్, లింగాల అనిల్ కుమార్ గౌడ్ ,కునగళ్ళ లిల్లీ గణేష్ ,జక్కుల రాణమ్మ ,గద్వాల ఉపేందర్ ,ఆలకుంట్ల సుధాకర్ ,వల్లాల రమేష్, తాంద్ర నారాయణస్వామి, గూడెపు కుమార్ ,పంగ జయసుధ, మద్దెపురం కొండమ్మ, అల్లంశెట్టి మహేష్ ,మచ్చ నాగిరెడ్డి ,కాలి పద్మ ,చిప్పలపల్లి యాదమ్మ కురిమిళ్ళ కవిత లు మాట్లాడుతూ గ్రామ



ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనే తమ ప్రధాన లక్ష యమని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధం, రహదారులు, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష యంగా పనిచేస్తామని,గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గెలుపొందిన యాదవ సర్పంచ్ ల కు నేడు సన్మానం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త;**



నేడు మాజీ మంత్రి , సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం విచ్చేయనున్న సందర్భంగా వివిధ మండలాల ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ తెలిపారు.ఉదయం 9:00 గంటలకుబీబీనగర్ ,పోచంపల్లి మండలాల పరిధిలో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు బీబీనగర్ యాక్సిస్ బ్యాంకు సమీపంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నా రు.ఉదయం 9:45 గంటలకుభువనగిరి, వలిగొండ, రామన్నపేట మండలాల గ్రామ సర్పంచులకు, ఉప సర్పంచులకు భువనగిరి వివేరా హోటల్ వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉదయం 10:00 గంటలకుయాదాద్రికి చేరుకొని పాదాల వద్దకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం యాదగిరిగుట్టలో యాదగిరిగుట్ట ,రాజాపేట, ఆలేరు, గుండాల, తుర్కపల్లి, బొమ్మలరామారం, అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలకు సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని అయోధ్య యాదవ్ కోరారు.

## కేంద్ర ప్రభ్నుత్వ పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఆల్ ఇండియా పెన్షనర్ల ఫెడరేషన్ చైర్మన్, సెక్రటరీ జనరల్ ఆర్.ఎస్. శర్మ**

**డిసెంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



సోమవారం 22 డిసెంబర్ 2025 న ఎస్.జి.పి.ఏ.టి. హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి అధ్యక్షతన నూతన మీటింగ్ హాలు ప్రారంభోత్సవం, 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సమావేశంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ జాతీయ చైర్మన్ ఆర్.ఎస్.శర్మ, సెక్రటరీ జనరల్ డి. సుధాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మార్చి 2025 లో పార్లమెంటులో ఆమోదింప చేసుకున్న పెన్షన్ వెలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా 1982 లో వై.వి.చంద్రచూడ్, ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం డి.ఎస్.నకార వేసిన కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పొందుతున్న ప్రయోజనాలన్నీ కూడా 112026 నుండి ఈ చట్టం ప్రకారము వర్తించవు అనే చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించుకోవడం చాలా దుర్మార్గమని ఆ చట్టాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం కనుక అమలైనట్లయితే 31 డిసెంబర్ 2025 వరకు పెన్షనర్లు పొందుతున్న సదుపాయాలు భవిష్యత్తులో పెన్షనుదారులకు పిఆర్సి కానీ డి.ఏ.లు కాని వర్తించవు. కాబట్టి ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వారికి న్యాయంగా రావలసిన రిటైర్మెంట్ బకాయిలు జిపిఎఫ్, జిఐఎస్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్కాష్మెంట్ లీవులు, సరెండర్ లీవులు, పి.ఆర్.సి.2020 ఏరియర్స్, డి.ఏ బకాయిలు అన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రిటైర్మెంట్ బకాయిలు అందక అప్పుల బాధతో బ్యాంకు రుణాలు చెల్లించలేక, మానసిక వ్యధతో, మానసికంగా కృంగిపోయి అనారోగ్యంతో దాదాపుగా 35 మంది పెన్షనర్లు చనిపోవడం బాధాకరమని కాబట్టి ప్రభుత్వం పెన్షనర్ల పైన దయతలిచి వెంటనే రిటైర్మెంట్ బకాయిలన్నింటిని చెల్లించాలని ఆ విషయంలో పాల్గొన్న పాల్గొన్న జాతీయ, రాష్ట్ర నాయకులందరూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.పి.ఏ.టి. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.రాజేంద్ర బాబు, ఎం.వి. నర్సింగారావు, సత్య దేవ్ సింగ్ అధ్యక్షులు ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఉత్తర ప్రదేశ్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జే.ఏ.సి. సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు జి. వీరస్వామి, వి.రామ్ మనోహర్,టీ. పురుషోత్తం, కే.సుధీర్ బాబు,అతిథులుగా ఏ.శ్రీనివాస్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ హనుమకొండ,టి. రాఘవరెడ్డి రీజినల్ ఆఫీసర్ ఆర్ అండ్ బి, కె. జనార్ధన్ రెడ్డి రిటైర్డ్ సి.ఈ. ఆర్ అండ్ బి లతో పాటు ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎల్. ప్రకాష్, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, ఆర్థిక కార్యదర్శి సూర్య ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సింగారెడ్డి, సత్యనారాయణ, రమేష్ జ్యోతి రమణి, రాధ, ఎల్. ప్రభాకర్ రెడ్డి, కె. దేవదాసు, వెంకటేశ్వర్లు, పి.రాజిరెడ్డి తదితరులు 600 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

## కరాటేలో బంగారు పతకాలుసాధించిన సెయింట్ ఆంథోనీ విద్యార్థులు

**ధర్మసాగర్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త):**

అంతరాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్ సికోకై షిటో రియో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని గిరిజన భవన్ లో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీలలో సెయింట్ ఆంథోనీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరుణాపురం చిన్న పెండ్యాల బ్రాంచ్ కు చెందిన 19 మంది విద్యార్థులు కరాటే పోటీలో పాల్గొన్నారు.వారిలో ముగ్గురు విద్యార్థులు బంగారు పథకాలు 16 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించారు.అంతర్ రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజారపు ప్రభుదేవ్ డైరెక్టర్ అనూష ప్రిన్సిపల్ వేల్పుల అశోక్ విద్యార్థులను అభినందించారు.



## బాలు నాయక్ తండా సర్పంచ్ నీ సన్మానించిన ఎంపీ బలరాం నాయక్

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22**

బాలు నాయక్ తండా గ్రామపంచాయతీనీ అన్ని రంగా లలో అభివృద్ధి చేస్తాభూక్యా శ్రీదేవిసమ్మర్యాయపర్తి మండలం,బాలు నాయక్ తండా ,బాలు నాయక్ తండా గ్రామపం చాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగాజరిగి ంది,గ్రావ ుపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా శ్రీదేవిసమ్మయ్య మరియు వార్డు సభ్యులు,ప్రమాణస్వీకారం చేశారు.

అనంతరం మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య బావగారు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ నూతన సర్పంచ్ భూక్యా శ్రీదేవిసమ్మయ్య దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు,ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసీ రాయపర్తి మండలంలో గ్రామపంచాయతీనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## కేవలం జాతర కోసమే టెంపరరీ ఔట్సోర్సింగ్ కండక్టర్ నియమాకాలు

**ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

**డిసెంబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మేడారం జాతర సందర్భంగా కొంతమంది కండక్టర్లు అవసరం ఉండటంతో ఆర్టీసీలో కండక్టర్ల ను ఔట్సోర్సింగ్ విధానం పై నియామకం చేపట్టాలని యాజమాన్యం నిర్ణయించి ఔట్సోర్సింగ్ ఏజెంట్ల ద్వారా రిక్రూట్మెంట్ చేయమని బస్సు భవన్ నుండి వచ్చిన ఆదేశాల మేరకే తాత్కాలికంగా కేవలం రెండు నెలల కొరకే తాత్కాలిక ప్రాతిపదికన రిక్రూట్మెంట్ చేపడుతున్నామని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. కాబట్టి నిరుద్యోగులు తాత్కాలిక నిమాకాలుగా గుర్తించి ఎటువంటి ప్రలోభాలకు లొంగ వద్దని ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డిమాండ్ చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వాలని తెలియజేశారు. కేవలం జాతర కొరకే రెండు నెలల కాల పరిమితితో నియమాకాలు చేపడుతున్నామని, టెంపరరీగానే ఏజెంట్ల ద్వారా నియమిస్తున్నామని అన్నారు. నిరుద్యోగుల నుంచి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఆర్టీసీ యాజమాన్యానికి వారికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. కాబట్టి నిరుద్యోగులు ప్రలోభాలకు లొంగి డబ్బులు ఇవ్వవద్దని కేవలం రెండు నెలల కొరకు తాత్కాలిక నియమాకాలు చేపడుతున్నామని అన్నారు.

## పల్లెను ప్రగతి పథంలో నడపాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22

నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు ఆయా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని,పల్లెలను ప్రగతి పథంలో నడపాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి సర్పంచ్ పనస సరోజ,బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఉపసర్పంచ్ కొరివి శంకర్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పంజాల శేఖర్, పనస ఉపేందర్,పంజాల సైదులు, లక్ష్మణ్,శివా,చందు,గ్రామ ప్రజలు పాల్గొని వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## హై టెన్షన్ మధ్య ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే, పోలీసుల జోక్యం ప్రమాణ స్వీకారానికి అడ్డువచ్చిన "ఒక్క ఓటు గొడవ"

నార్కట్ పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22

ఎన్నికల రోజే ఓట్ల లెక్కింపు పై గెలిచిన అభ్యర్థికి నియామక పత్రం ఇవ్వడంతో ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి కానీ ఆ గ్రామంలో జరగవలసిన ప్రమాణ స్వీకారానికి అడ్డు వచ్చిన "ఒకే ఒక్క ఓటు" గందరగోళం రేపి ఉద్రిక్తతకు కారణం అయ్యింది. వివరాలలోకి వెళ్ళగా మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ను ధ్రువీకరిస్తూ ఆర్వో ఆ రోజే నియామక పత్రం ఇవ్వటం జరిగింది. కానీ ఒక ఓటుతో నేనే గెలిచానంటూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గ్రామంలో భారీగా ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారానికి సిద్ధ పడ్డది. దీంతో గ్రామంలో హై టెన్షన్ వాతావరణం ఏర్పడి ఎప్పుడు ఎక్కడ ఎటువంటి సంఘటన చోటు చేసుకుంటుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఉదయం 10:30 గంటలకు జరుగాల్సిన ప్రమాణ స్వీకారం మధ్యాహ్నం 2:00 గంటలకు వాయిదా పడటం జరిగింది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాలతో భారీగా పోలీసుల మోహరింపు మధ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెరుగు అనిత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.


## ప్రజాప్రతినిధులకి ఘనంగా సన్మానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22

నార్కట్పల్లి మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, వార్డు సభ్యులకు, వారి విజయానికి దోహదపడినటువంటి ప్రతి ఒక్కరికి మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసం మేరకు, ప్రజల అభిప్రాయం మేరకు,నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ముందు వరుసలో ఉండాలని గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రేగట్టే మహీందర్ రెడ్డి, నడిమపల్లి శ్రీను, స్వామి, చీర సత్తమ్మ లింగయ్య, దాసోజు బిందు కోటి, కడగంచి మంజుల శంకర్, దెందె లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు దొనెలా శంకర్ రెడ్డి, పెద్ది రెడ్డి నారాయణ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు చొల్లేటి జ్ఞానేశ్వర్, చీర బిక్షం, దయ్యాల మల్లయ్య, విష్ణు,కట్ట రామకృష్ణ అభిక,మిర్యాల రమేష్, కొమ్ము లలిత అశోక్, రేగట్టే రఘుపతి రెడ్డి, రేగట్టే శంకర్ రెడ్డి, గాదె లింగయ్య, అది చంద్రయ్య, మేడి శంకర్,చీర రమేష్ కడారి మిధున,కట్ట మోహన్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అండతో గెలిచాను వారి సేవ చేసుకుంటాను.

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కి చెందిన ఆరవ వార్డు సభ్యునిగా సమీప అభ్యర్థిపై మండలంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచి వార్డు సభ్యునిగా ఎన్నికైన బకరం జనార్ధన్ సోమవారం పాలకమండలి సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి ముఖ్య కారణం దళితుల అండదండలేనని, తనపై నమ్మకంతో వారు వేసిన ఓట్లతోనే గెలిచానని, వారికి ఎల్లవేళలా సేవ చేసుకుంటానని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. సోమవారం బహుజన సమాజ్ పార్టీ నాయకులతో కలిసి తన నివాసం నుండి గ్రామపంచాయతీ వరకు భారీ ఊరేగింపుతో వచ్చి అందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.


## గ్రామ అభివృద్ధికి కృషి చేయండి మీతో మేము సైతం... ప్రహ్లాద్

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22

యువత రాజకీయాల్లోకి వస్తే బాధ్యతాయుతమైన పదవులు చేపడితే జరిగేటువంటి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించాలి అని ప్రముఖ వ్యాపారవేత్త సద్గురు పాలిమర్స్ చైర్మన్, మాజీ ఉపసర్పంచ్ పసునూరి ప్రహ్లాద్ అన్నారు. సోమవారం నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ ను ఆయన పుష్పగుచ్చాలు,శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గ్రామ అభివృద్ధి సరైన పాలకవర్గ సభ్యుల చేతిలోనే ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆయన బాటను అనుసరిస్తూ స్థానిక మంత్రుల, శాసనసభ్యుల సహాయ సహకారాలు తీసుకొని నార్కెట్పల్లి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేస్తూ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయాలని,అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైతే మీ వెంటే నేను సైతం అంటూ భరత్ కు భరోసా కల్పించారు. కార్యక్రమంలో సద్గురు పాలిమర్స్ డైరెక్టర్ పసునూరి చిదానంద, వేదాక్షి ట్రేడర్స్ నిర్వాహకులు ఏనుగు దయాకర్ రెడ్డి, దుర్గ ఆయిల్స్ ప్రొప్రైటర్ దేవరశెట్టి నారాయణ, నాగశ్రీ క్లినిక్ నిర్వాహకులు పాల్వాయి భాస్కరరావు ప్రసాద్, ఆర్యవైశ్య మహాసభ మండల గౌరవ అధ్యక్షులు ఇడుకుళ్ళ బిక్షమయ్య, అధ్యక్షుడు బిల్ల కంటి శ్రీకాంత్,బండారు రమేష్, బండారు శ్రీనివాస్, బ్రహ్మాపూర్ రాములు తదితర పట్టణ ప్రముఖులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## భరత్ అనే నేను.... నార్కెట్పల్లి సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం కొలువుతీరిన పంచాయతీ పాలకవర్గం భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22



గత 22 మాసాలుగా ఎదురుచూస్తున్న పంచాయతీ పాలక వర్గం నేడు కొలువుదీరింది. వేదమంత్రోచ్ఛరణల మధ్య భారీ జన సమీకరణ సమక్షంలో నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్.. భరత్ అనే నేను సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను అంటూ.. పక్షపాతరహితంగా రాగద్వేషాలు లేకుండా పంచాయతీరాజ్ చట్టాలకు లోబడి గ్రామ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని ప్రమాణం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన భరత్ మాట్లాడుతూ తాను ఆశతో రాలేదు, తెనాలి మరింత అభివృద్ధి చేయాలని ఆశయంతో వచ్చానని అన్నారు. పట్టణ ప్రజల సాక్షిగా చెబుతున్న మాట వాస్తవం. తాము పాలకులం కాదు, మీ సేవకులుగా ముందుకు వచ్చామని భరోసా ఇచ్చారు. మేజర్ గ్రామ పంచాయతీని రాజకీయాలకు అతీతంగా, జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు.ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న ఎప్పటికప్పుడు తీరుస్తామని పేర్కొన్నారు. సర్పంచ్,పాలక మండలి సభ్యుల సన్మానం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జేరిపోతుల భరత్, ఉపసర్పంచ్ సామ శిరీష రెడ్డి ,14వార్డు సభ్యులను పంచాయతీరాజ్ శాఖ ఘనంగా సన్మానించింది. వీరితోపాటు పట్టణానికి చెందిన ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి దంపతులు, యాద వెంకన్న మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నూతన సర్పంచ్ మరియు పాలక మండలి సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా వెలిమినేడు అభివృద్ధికి కృషి - నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

రాజకీయాలకు అతీతంగా వెలిమినేడు గ్రామ పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆగ్రామ నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం సభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి అమరేందర్ నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా సర్పంచ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి మరోసారి సర్పంచ్గా గెలిపించిన వెలిమినేడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సహకారం తీసుకుని, పాలకవర్గ ఐక్యతతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యతతో పని చేస్తామని తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి సహా పాలకవర్గ సభ్యులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల నాయకులు శీలా రాజయ్య, పంది నరేష్, అరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహాలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు అంతటి నర్సింహ గౌడ్, బైకాని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఊడుగు వసంత వెంకటేశం, మాజీ సర్పంచులు మద్దెల మల్లయ్య, దేశబోయిన మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు అరూరి శ్రీను, దేశబోయిన స్వరూప, మద్దెల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు కందాల చంద్రారెడ్డి ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. గణితం విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, తర్కశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడంలో గణితం దోహదపడుతుందని వివరించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా పాఠశాలలో గణిత విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సబీహా, వహీద్, లీలావతి, వెంకన్న, విద్యావాలంటీర్ చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గాల ప్రమాణస్వీకారం.

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సోమవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. చిన్నకాపర్తి, వట్టిమర్తి, వనిపాకల గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆవుల సుందర్, మేడి శ్రీలత శ్రీను, కోన్ రెడ్డి మహిపాల్రెడ్డి, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరేగూడెం గ్రామంలో నూతన సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైదా రవీందర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం, సుంకెనపల్లిలో ఆవుల సునిత యాదయ్య, ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీ బిక్షం, వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి, పిట్టంపల్లిలో అందె అండాలు రాములు, ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ యాదయ్య, ఏపూర్లో పాలెం మహేష్, తాళ్లవెల్లెంలలో జోగు సురేష్, నేరడలో మిర్యాల వెంకటేశం, వెంబావిలో గుణగంటి అలివేలు వెంకన్న, గుండ్రాంపల్లిలో బత్తుల మహేశ్వరి నర్సింహ్మా, పేరేపల్లిలో రూపని సోనియా లింగస్వామి, బోయ గుబ్బలో రేగులగడ్డ స్వామి, బొంగోనిచెరువు లో కట ఆశయ్యలు సర్పంచ్లుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## జగన్ మృతి పట్ల సంతాపం, ఆర్థిక సహాయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22

నార్కెట్పల్లి పట్టణానికి చెందిన బైరోజు జగన్ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు. సోమవారం వార్డు సభ్యులు పాలకూరి రమేష్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పట్టణానికి చెందిన పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్వాయి భాస్కరరావు, వడ్డె గోని రామలింగం మేడబోయిన శ్రీనివాస్, జాల మంజుల సైదులు, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.